ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74603

ఉదయం ★ ★

Regd. A 394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజుయల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం, 13 4-00
(100 అం, 12 నెలలు ,, 3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు ,, 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,, 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

వుల్స్ సూటు, బనారస్ చీరలు, సాదా చీరలు, పార్కస్కిన్, నైలాన్ డ్రెస్సెస్ మొదలైన దుస్తులన్నీ సంతృప్తికరంగా డ్రైక్లీన్, డయింగ్ డార్నింగ్ నైపుణ్యంతో చేయబడి ఒప్పుకున్న సమయానికి ఇవ్వబడును.
Estd. 1939
A-1 Dry-Cleaners
KINGSWAY Phone No. 74940 MARREDPALLY Phone No. 74115
డ్రైక్లీనింగ్‌లో 23 సంవత్సరాల నుండి సిద్ధహస్తులు.

సంపుటి: 1 సంచిక: 261 :: సికిందరాబాద్, 23.6.1961 శుక్రవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ప్రధానరాజకీయపక్షాలప్రాతినిధ్యంతో లావోస్ మిశ్రమప్రభుత్వం

జ్యూరిచ్ చర్చల అనంతరం ముగ్గురునాయకుల సంయుక్త ప్రకటన

ఎన్నికల శాసనం ప్రాతిపదికగా ప్రజాస్వామిక హక్కుల పునరుద్ధరణ

తక్షణ యుద్ధవిరమణ, సైన్యాల ఏకీకరణ తటస్థ విధానాలపైకూడా ఒప్పందం

జ్యూరిచ్, జూన్ 22

లావోస్‌లో 'జాతీయ యూనియన్' ప్రభుత్వాన్ని నెలకొల్పే విషయమై తాము ఒక ఒడంబడికకు వచ్చినట్లు లావోస్ అతివాద, మితవాద, తటస్థనాయకులు ముగ్గురు నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మూలంగా యీ విషయమై అంగీకారం కుదిరింది వీలైనంత త్వరలో జాతీయ సామరస్యమును, వర్గాల మధ్య సహకారమునుసాధించే మార్గోపాయాలు అన్వేషించేందుకు తిరిగి త్వరలోనే మరో సమావేశం జరుగగలదని నాయకత్రయం ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు యీ సంయుక్త ప్రకటనపై నాయకులు ముగురూ సంతకాలు చేశారు లావోస్‌లోని ప్రధాన రాజకీయ పక్షాలు మూడింటికి నూతన మిశ్రమ మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వుంటుందనీ [illegible] స్వతంత్రంగా వుండాలనీ యీ నాయకులు అంగీకరించారు. రాజకీయ జాతీయ మంత్రివర్గమును అసెంబ్లీతో సంబంధం లేకుండా రాజుగారే నియమించాలని అంగీకరించారు. అలాగే యీ మంత్రిమండలికి ఎవరు నాయకుడుగా ఉండాలనే విషయం మాత్రం సంయుక్త ప్రకటనలో పేర్కొనలేదు.

తక్షణమే లావోస్ అంతటా యుద్ధ విరమణను వాస్తవికంజేసి, దేశం అంతటా శాంతిని ప్రతిష్ఠించటమే తాత్కాలిక జాతీయ ప్రభుత్వ లక్ష్యంగా వుండాలని నాయకత్రయ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

జెనీవాలో జరుగుతున్న చతుర్థ రాజ్యాల సమావేశమునకు, లావోస్ తరపున ఏకైక ప్రతినిధి వర్గమును యేర్పరచనున్న జాతీయ ప్రభుత్వం పంపాలి

విదేశాలతో లావోస్‌కు యెలాంటి సైనికపొత్తు వుండరాదనీ, లావోస్ రక్షణ సైనిక పొత్తులకు లోబడి వుండరాదనీ వారా ప్రకటనలో పేర్కొన్నారు. (ఇది సీటోప్యాక్టోకల్‌ను ఉద్దేశించి వుండవచ్చును.)

ఇంకా ఈ నాయకత్రయం మధ్య యీ క్రింది విషయాలపై ఒప్పందం కుదిరింది.

(1) ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ప్రజా స్వామిక స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గ్యారంటీ చేయాలి

(2) జాతీయ అసెంబ్లీ 1957 లో [illegible] ఎన్నికల శాసనము ననుసరించి పౌరులకు ప్రజాస్వామిక హక్కులు ప్రసాదించాలి.

(3) కుల, మత, వర, రాజకీయ పరతము విభేదం లేకుండా ప్రజలందరికీ ఒకే న్యాయరక్షణ ఉండాలి.

(4) నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం మూడు ప్రధాన పక్షాలకు చెందిన సైన్యాలను కలిపి ఒక జాతీయ సైన్యంగా రూపొందించాలి.

(5) వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు పెంపొందించి ప్రజల ఆర్థికస్థితిమతును అభివృద్ధి పరచేందుకు ప్రత్యేక శ్రద్ధ గైకొనాలి.

చతుర్థశ రాజ్యాల సభ వాయిదా

జెనీవా, జూన్ 22

లావోస్‌పై చతుర్థశ రాజ్యాల సభ 25 వ సమావేశం 70 నిమిషాలపాటు జరిగిన పిమ్మట సాయంత్రం గం. 3-15 లకు వాయిదాపడింది ఈ సమావేశం తిరిగి సోమవారం ఉదయం గం. 10-00 లకు ప్రారంభమౌతుంది.

షాంబే విడుదల

మొబుటూ ప్రకటన

లియోపాల్డువిల్లీ, జూన్ 22

కటాంగా అధ్యక్షుడు మోయిస్ షాంబేను విడుదల చేసినట్లు కాంగో సర్వసేనాని జనరల్ జోసెఫ్ మొబుటూ నేడు ప్రకటించారు

నిర్బంధ విముక్తి నొందిన షాంబే అధికార దర్పంతో లియోపాల్డు విడుదలగుండా, ఒక పెద్ద ఊరేగింపుగా బయలుదేరాడు.

పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ మాజీప్రెసిడెంటు కాంగోను మహోన్నత దేశంగా రూపొందించేందుకు తానుమహారాజకీయనాయకులతోకలసి పనిచేయనున్నట్లు కటాంగా అధ్యక్షుడు షాంబే ప్రకటించాడు

పార్లమెంటు సమావేశం

[illegible] కేంద్ర [illegible] ప్రధాని [illegible] 20 మంది [illegible] దేశం తాతటా వున్న పార్లమెంటు సభ్యులను అనాటికి లియోపాల్డువిల్లికి రావందో బస్సుతో తీసుకు రావటమే దుస్తరమని షాంబే అన్నారు.

ఇలా వేదలి రెండు నెలలైందనీ, అక్కడతాము చక్కపెట్టి పలసిన వ్యవహారాలన్నీ పూర్తయ్యాయనీ షాంబే అన్నారు.

ఈ పత్రికాగోష్ఠి కాంగో ప్రధాని ఇలియో యింట్లోనే జరిగింది. విదేశ శక్తుల ఒత్తిడికి లోనై కేంద్రప్రభుత్వం తన్ను నిర్బంధించిందని షాంబే వివరించాడు. జనరల్ మొబుటూను 'నిస్వార్థ సేవకుడు సేనాని' అని వర్ణించాడు.

ఆంధ్రలో లక్షటన్నుల దుక్క ఇనుంకర్మాగారం

లైసెన్సు కోసం దరఖాస్తులు పెట్టుకోవచ్చునని పరిశ్రమలశాఖ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22

లక్ష టన్నుల ఉత్పత్తి శక్తిగల దుక్క యినుము యంత్రాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించి అందుకుగాను లైసెన్సుల కోసం అభ్యర్థిత్వ పత్రాలను పెట్టుకోవచ్చునని ప్రకటించినట్లు నేడు తెలియ వచ్చింది

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమ మండలి సభ్యులలో ఈ యంత్ర సాధనాభిలాషులు లైసెన్సు కోసం భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించవచ్చునని, వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టరు నేడు ప్రకటించారు.

కచార్ సమస్య

ప్రధానితో శ్రీ చాందా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 22

కేంద్ర గృహ నిర్మాణశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ చాందా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని కచార్ పరిస్థితిని గురించి చర్చించారు శ్రీ చాందా కచార్ నుండి పార్లమెంటుకు ఎన్నికయ్యారు

ఈ వారాంతంలో న్యాయశాఖ మంత్రి శ్రీ పేతో కలసి చాందాగూడా కలకత్తా వెళ్ళి బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి సి రాయితో అస్సాం భాషా సమస్యపై చర్చలు జరుపుతారు. కేంద్ర సంగ్రామ పరిషత్తు ప్రతినిధి వరం దేశ్‌ముఖ్‌పరాల మంత్రి శ్రీ శాస్త్రితో జూలై 9 తేదీన చర్చలు జరుపనున్నారు.

గుల్జారీలాల్ సంఘం

మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు

భోపాల్, జూన్ 22

మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో గుల్జారీలాల్ సంఘం రెండురోజుల నుండి జరుపుతున్న సంప్రదింపులు ముగిశాయి.

ఈ రాష్ట్రానికి సంబంధించిన సాంకేతిక వివరాలను కొన్నిటిని సేకరించాలని, మిగిలిన వివరాలను త్వరలోనే తమకు అందుజాయనీ యీ చర్చల అనంతరం శ్రీ గుల్జారీలాల్ అన్నారు.

ఈ చర్చలలో గోదావరీ జలాలలో తమవాటా పెంచాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు కోరినట్టు తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్‌లో గోదావరీ పరివాహక ప్రాంతం 20 శాతమే ఉన్నా అతివృష్టిరోజులో మధ్యప్రదేశ్‌లోని మూడు ఉపనదులు 87 శాతం నీటిని గోదావరి నదికి అందిస్తున్నాయనీ, అందువల్ల, యీ దామాషా ప్రకారం గోదావరి జలాలలో తమకు వాటా యివ్వాలనీ యీ అధికారులు అన్నారు.

తమ యీ కోర్కెను తీరిస్తే తమ రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలో మూలపరిశ్రమలను నెలకొల్పుటానికి అవకాశాలున్నాయన్నారు.

ఈ సంఘం రేపు ఇక్కడనుండి బయలుదేరి విజయవాడ మీదుగా బెంగుళూరు వెళ్ళి మైసూరు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారు

ఆస్ట్రేలియాలోనూతన మారణాయుధఉత్పత్తి

అమెరికా ఆర్థిక సహాయం

మెల్‌బోర్న్, జూన్ 22

ఆస్ట్రేలియా కనిపెట్టిన అతిరహస్యమైన మారణాయుధ ఉత్పత్తికి దోహదం చేసే నిమిత్తం వెంటనే 4,000,000 డాలర్లు గాంటును మంజూరు చేయడానికి అమెరికా సిద్ధంగా వుందని ఆస్ట్రేలియా రక్షణమంత్రి శ్రీ ఆథాల్ టోన్‌కా వెల్లడించారు.

పిచ్చి సంవత్సరం ఇరుదేశాల ప్రభుత్వాలూ ఒకేరీతి ప్రకటనలు చేసేంత వరకూ, ఈ మరణాయుధానికి సంబంధించిన రహస్యాలను ఒక్కటికూడా బహిరంగ పర్చకూడదని అమెరికా ఒక నిబంధన విధించింది

అమెరికా రక్షణ శాఖాధికారులతో చర్చలు జరిపి శ్రీ టోన్‌కా నిన్న ఇక్కడకు వచ్చారు. వారిశాదళంలో ఉపయోగించే నిమిత్తం 80 బ్రిటిష్ హెలికాప్టర్లను కొనాలని ఆస్ట్రేలియా నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

మేడకూలి 5 గురి మృతి

పాత ఢిల్లీలో దుర్ఘటన

న్యూఢిల్లీ, జూన్ 22

5 సంవత్సరాల బాలికతో సహా 5 గురు పాత ఢిల్లీలో గృహంకూలి నందున ఈ రోజు ఉదయం గాయపడ్డారు. బాలిక వెంటనే మరణించింది. గాయపడినవారిని వైద్యాలయంలో చేర్చారు.

నిన్నటి రోజు యిదేరకం ప్రమాదంవల్ల 4 సం॥ ల వయస్సుగల బాలుడు మరణించటం, 3 గురికి గాయాలు తలగటం సంభవించింది

రాష్ట్రంలో నియోజక వర్గాల విభజన

కమిషనుసమావేశం తేదీమార్పు

న్యూఢిల్లీ, జూన్ 22

ఆంధ్రప్రదేశ్ నియోజకవర్గాల విభజనకు సంబంధించిన అభ్యంతరాలనూ, సూచనలనూ, పిలవటంకు 1961 జులై 17 వ తేదీనుండి సమావేశాలు ప్రారంభమవుతాయని 1961 జూన్ 5 వ తేదీన ఎలక్షను కమిషను ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. అయితే, అదే సమయంలో హైదరాబాదులో ఒక అఖిలభారత సమావేశం జరపడానికి యివివరకే ఏర్పాటు జరిగినందున ఎలక్షను కమిషను తన సమావేశపు తేదీని 1961 జులై 12 కి మార్చిందనీ యీ సమావేశమును కార్యాలయం మరొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అమెరికా పడలి చెక్ రాయబారి విజ్ఞప్తి

ప్రభుత్వ ఆదేశం

న్యూయార్క్, జూన్, 22

అమెరికాలోని జెకోస్లోవేకియా రాయబారి మిరోస్లావ్ న్యుబాక్ తనంతట తానుగా అమెరికా వదలి వెళ్ళిపోవాలంటూ, ఆయన వీసా అనుమతి పత్రాలను రద్దుచేశారు. ఆయనంతట ఆయనే వెళ్ళిపోకపోతే నిర్బంధాలకు బహిష్కరించవలసి వుంటుందని గూడా నిన్న హెచ్చరించారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూన్ 22	
నేటి ప్రారంభ ధర	32.01
నేటి ముగింపు ధర	34.06

ఒరిస్సా మంత్రివర్గ ప్రమాణస్వీకారం నేడు

న్యూఢిల్లీ, జూన్ 22

ఒరిస్సా మంత్రిమండలిలో శ్రీ బిరేన్‌మిత్రా శ్రీ సదాశివ్ త్రిపాఠి, శ్రీ నీలమణి జేత్యాయ్, శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్‌లు ఉంటారని కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు శ్రీ బిజయానంద్ పట్నాయక్ ప్రకటించాడు. రేపు మధ్యాహ్నం కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు.

తనతో కలసి అయిదుగురు కాక మరో ఇరదు ముగురు పేర్లను రేపు ప్రకటిస్తారనన్నారు.

వీలైనంత వరకు తక్కువసంఖ్యగల మంత్రిమండలినే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ కేంద్రం పార్లమెంటరీ బోర్డు ఇచ్చిన సాయంత్రం ఇక్కడ సమావేశమై సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఖచ్చితంగా ఎంతమంది మంత్రులను నియమించేది చెప్పటానికి శ్రీ పట్నాయక్ నిరాకరించారు అయితే పని ఒత్తిడిని బట్టి మరో ఒకరిద్దరు మంత్రులను తరువాత చేరుకొనే అవకాశం లేకపోలేదన్నారు.

పాతమంత్రులకు స్థానాలు

పాతమంత్రులనుంచి ఇద్దరు ముగ్గురిని నియమించే సూచన కనబరచాడు పట్నాయక్.

ఉపమంత్రుల నియామకాన్ని గురించి ఇంకా నిర్ణయించలేదు.

ఒక నెల తరువాత ఈవిషయాన్ని గురించి నిర్ణయిస్తామన్నారు ఉపమంత్రులను నియమించే పక్షంలో [illegible]లకు, అటవిక జాతులవారికి ప్రాతినిధ్యం ఇస్తామన్నారు.

రేపు ఉదయం శ్రీ పట్నాయక్ తన స్వంత విమానంలో కటక్ వెళ్ళుతున్నారు. భువనేశ్వర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రమాణ స్వీకారం జరుగుతుంది.

సభాపతి స్థానానికి అభ్యర్థులు

సభాపతి స్థానానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ దాస్ పేరు, మాజీమంత్రి ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ లింగరాజ్ పాణిగ్రాహీ పేర్లను వినబడుతున్నాయి ఒరిస్సా శాసన సభ జూన్ 30 న సమావేశమవుతున్నది. ఆనాటి సభాపతి ఉప సభాపతి ఎన్నిక జరుగుతుంది.

పారిస్ ప్రయాణం

జూన్ 28 వ తేదీ స్వీకారం చేస్తున్నారు కొత్తమంత్రులు అనుసరించి మొదటి శ్రీ పట్నాయక్ యూరోప్ పారిస్ వెళ్ళుతున్నారు తిరిగి జూలై 30 కి అయిన కట్టర్ చేస్తారు.

హైదరాబాదు వాల్తేరు మధ్య విజయవాడ మీదుగా పౌరవిమానయాన సర్వీసు

కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు మంత్రి శ్రీ సుబ్బరాయన్ వెల్లడి

మద్రాసు, జూన్ 22

విజయవాడ మీదుగా హైదరాబాదు, వాల్తేరు పట్టణాల మధ్య విమాన సర్వీసు ప్రారంభించాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించిందనీ, ఈ అభ్యర్థన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ తంతి తపాలాశాఖ మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ వెల్లడించారు.

'వాసిగార్డ్ తరహా విమానాలు ఖరీదు చేయడానికి అధిక మంత్రాంగం జరుగుతుందనే సమయంలో కొత్త విమాన సర్వీసులు ప్రారంభించటం సమంజసమేనా? అని ప్రశ్నించగా, ప్రస్తుతం నడుస్తున్న విమాన సర్వీసులు సమర్థంగా నడుస్తున్నదనీ కూడా వారన్నారు.

ప్రభుత్వం కూడా విమాన యాన మార్గాలు నెలకొల్పుటకు పోయిన పోస్టులో కిబ్బుట్టు వారు ముందుకు వచ్చి పౌర విమాన యాన సర్వీసును ప్రారంభించవచ్చునని, [illegible] వారు చార్జీ మాత్రం ప్రభుత్వ రేటుకు మించకుండా వుండాలనీ వారు సూచించారు.

బస్తీప్రాంతాలకు మంచినీటిసౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 22

దేశ ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు పరిశుభ్ర పరచిన కోళాయినీరును సరఫరా చేయడం అత్యాంతావశ్యకమని ప్రజారోగ్య నిపుణులు అభిప్రాయపడుతూ, తృతీయ ప్రణాళికలో ఇందుకు కేటాయించవలసిన ధనాన్ని గురించి చర్చించారు.

154 కోటు యీ పథకం క్రింద కేటాయించినట్లు తెలుస్తున్నది ఇందులో 105 కోట్లు కేంద్ర ఆరోగ్య శాఖ కేటాయించింది గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద 25 కోట్లు కేటాయించారు. సమాజ వికాసశాఖ 12 కోటు కేటాయించింది షెడ్యూలు కులాల, అటవిక జాతుల సముద్ధరణ కార్యక్రమంలో ఇందుకోసం 2 కోటు కేటాయించారు.

ద్వితీయ ప్రణాళిక ఆఖరయ్యాటికి 25 శాతం పట్టణవాసులకు పరిశుభ్ర పరచిన కోళాయినీరు లభ్యమయినట్లు అంచనా వేశారు దీని ప్రకారం మొత్తంలో వారు 20 శాతం ఉన్నారు

వస్తుత కేటాయింపుల ప్రకారం తృతీయ ప్రణాళిక ఆఖరయ్యాటికి మరో 15 లక్ష 20 శాతం పట్టణవాసులకు ఈ సౌకర్యం లభ్యం కావచ్చు

బస్తర్ కాంగ్రెసుపక్షం

మధ్యప్రదేశ్ కాంగ్రెసుపరిణామం

భోపాల్, జూన్ 22

బస్తర్‌జిల్లా కాంగ్రెస్ పరిణామ సభ యీయనుండగా రద్దుచేస్తున్నట్టు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి సమావేశం నేడు తీర్మానించినట్లు, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ యుధిష్ఠిర్ మిశ్రా విలేకరుల వారికి తెలియజేశారు

వచ్చే సాధారణ ఎన్నికల్లో బస్తర్ జిల్లా కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కోరినా కూడా అభ్యర్థుల నియామకం చేయలేదనీ ఈ జిల్లా కమిటీని రద్దు చేయటానికి యిది ఒక ముఖ్య కారణమనీ శ్రీ మిశ్రా తెలియజేశారు.

జనరల్ బజారు అభివృద్ధి పథకం

సికిందరాబాద్, జూన్ 22

సికిందరాబాదులోకల్లా జనరల్ బజారులో జనసమర్దం జాస్తి. ఈ బజారు చాలా ఇరుకుగా ఉండి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నది దానిని విశాలం చేయాలని పురపాలక సంఘం చాలా కాలంక్రితమే భావించుకున్నది. అదివరకే ఇంజనీరు శ్రీ వేణుగోపాల్ యీ కార్యక్రమాన్ని చేపట్టారు.

ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ఇదివరలో మంజూరు చేశాయ దానిని ఆమోదపరచి అనుమతి యిచ్చారు ఈ పథకానికి ప్రభుత్వం 8 లక్షలు మంజూరు చేసింది.

ఈ బజారులోని దుకాణాల ఇంత విలువలను అంచనా వేయటంలో శ్రీ వేణుగోపాల్ నిమగ్నులైనారు ఈ పనులకు, భవనాలను కూడా కొనవలసి ఉంటుంది. యీ పనులను పరిశీలించి పరిశీలించి నిష్పక్షపాతంతో చేస్తారు. కార్పొరేషన్ నిర్ణయించిన పద్ధతిలో దుకాణాలను విస్తరిస్తారు.

గోపాల్‌గంజ్ మత కలహాలు

ఇండియా ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 22

గతవారం మొదటివారంలో తూర్పు పాకిస్తాన్ గోపాల్‌గంజ్‌లో జరిగిన మత కలహాలలో 500 మంది దాకా చనిపోయారు ఈ అలజడుల పట్ల ఇండియా తన తీవ్ర ఆందోళనను తెలుపుతూ, పాకిస్తాన్ ప్రభుత్వానికి అధికారిక పత్రాన్ని పంపింది.

ముంబోగ్యమైనదని కర్రింద అడిగా, వాగాడిని దువ్వ, పిడ, విశదీకి రేకుంబా ఎదోక దూపేటా ప్రమంత మంతటా అడిగి వాడు న్నాడు. భారతదేశంలోకూడా నుక్కుపొడి పీల్చుం లేక పొగాకు పదుంబం కంటి దూడ పాపం ఎక్కువ వరిపాలే యగుచున్నది. తత్ఫలితంగా ప్రస్తుతంపాలిటా 3,200 కోట్లకు పైంచి ఏగరెట్టు వాడకము చున్నవని అంచనాపేయ అడిగిరి.
పొగాకు గాధ...8

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్ముపరకూ మంచిది
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT. 708 TEL

పంచాంగం

శుక్రవారం

23, జూన్ 1961

శ్రీ ప్లవ సంవత్సర నిజ జ్యేష్ఠ శుద్ధ దశమి తెల్లవారుజామున 4-24 వరకు. చిత్త రాత్రి 12-19 వరకు వర్జ్యం ఉదయం 7-39 మొదలు 9-19 వరకు.

వ్యాపారస్తులకు:- వెంటి బంగారాలు తేజి. వస్త్రి నూలు నిలకడ. నూని దినునులు తేజి. పసుపు, చింతపండు, జిల్లం తేజి. మిర్చి కొబ్బరి నిలకడ. ధాన్యాలు అవరాలు మార్పులుంటవు.

రైతులకు:- దున్నుటకు, ఎరువులు తోలుటకు మంచిదికాదు. పశువృద్ధికి మాత్రం అనుకూలము.

మంచిచెడ్డలు:- వృత్తి వ్యాపారాలకు, గవర్నమెంటుకు సంబంధించిన పనులకు, కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు, లలితకళలకు, నూతన ప్రారంభములకు, ప్రయాణాలకు, డబ్బు లావాదేవీలకు, నూతన ఉద్యోగములో చేరుటకు, అధికార్లను చూచుటకు అనుకూలము.

అదృష్టసంఖ్యలు:— 9-6-5.

ఆంధ్ర భూమి

గురువారం, 22 జూన్ 1961

పంచాయతీలు-పార్టీ రాజకీయాలు

పంచాయతీ రాజ్యం గురించి కాంగ్రెసు అగ్రనాయకులు ఎప్పుడు మాట్లాడినా, రాజకీయ పక్షాలు పంచాయతీల్లో జోక్యం పెటుకోరాదని సలహా ఇస్తూ వుంటారు. భువనగిరిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ అధ్యక్షులమహాసభను ప్రారంభిస్తూ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ యు. యన్. ఢెబర్ కూడా అవేమాటలు అన్నారు. రాజకీయ పక్షంగా ఇంతవరకూ పంచాయతీ ఎన్నికల్లో, సమితుల పరిషత్తుల ఎన్నికల్లో పాల్గొనలేదు. కాని కాంగ్రెసు వాదులు ప్రత్యక్ష ప్రయోజనం కొరకు సమిష్టిగా పాల్గొన్నారు. సభ్యుల ఎన్నికలు పూర్తి అయిన తరువాత అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికలకు ముందు, ప్రతి పంచాయతీ సమితిలోనూ, ప్రతి జిల్లా పరిషత్తులోనూ ప్రదేశ్ కాంగ్రెసుసంఘం కాంగ్రెసు పక్షాలను ఏర్పాటు చేసింది. యథార్థంచూస్తే పంచాయతీ సమితులలోనూ, జిల్లా పరిషత్తులలోనూ ప్రవేశించిన రాజకీయ పక్షం కాంగ్రెసు. భువనగిరిలో జరిగిన పంచాయతీల అధ్యక్షుల మహాసభ కూడా కాంగ్రెసు అధ్వర్యాన కాక పోయినా, యాజమాన్యాన జరిగింది.

కాంగ్రెసు వాదులు, ముఖ్యంగా కాంగ్రెసు నాయకులు, ఇతర రాజకీయ పక్షాలు పంచాయతీల్లో జోక్యం కల్పించుకొని' గ్రామాల శీఘ్ర, సమగ్ర అభివృద్ధికి అంతరాయం కల్పిస్తున్నట్లు విమర్శించడం న్యాయంకాదు. గ్రామ పంచాయతీల్లోగాని, సమితుల్లోగాని, పరిషత్తుల్లోగాని, ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు, వున్న రాజకీయాలు కాంగ్రెసులోని వర్గాలకు సంబంధించినవే. జిల్లా పరిషత్తుల అధ్యక్షులుగా, విధానసభ సభ్యులుగాని, పార్లమెంటు సభ్యులుగాని పుండరాదని దువనగిరి సమావేశం ఆమోదించిన తీర్మానం కూడా వర్గ ప్రయోజనం దృష్ట్యా జరిగిందే. కాంగ్రెసువారే స్థానిక సంస్థల్లోకి రాజకీయాలను ప్రవేశపెట్టినారు.

పంచాయతీల్లోగాని, సమితులలోగాని, పరిషత్తులలోగాని, పురపాలక సంఘాల్లోగాని రాజకీయాలు ప్రవేశించడం వాంఛనీయం కాదు. రాజకీయాల ప్రవేశాన్ని నివారించేందుకు ప్రయోజనకరమైన మార్గాన్ని రాష్ట్రప్రభుత్వాలు తెలుసుకోలేదు. పంచాయతీల నుంచి పరిషత్తుల వరకూ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో జరిగితే, అభ్యర్థులు పలుకుబడి, నిజాయతీ, ఋజువర్తనలనుబట్టి ఎన్నిక కావచ్చును. రాజకీయాలు సభ్యుల ఎన్నికల సందర్భంలోగాక, అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక సందర్భంలోనే ప్రవేశిస్తున్నవి.

ఈ పదవులకు ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరిగే పక్షంలో ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి సూచించినట్లు నాయకత్వం ప్రజలనుంచే వస్తుంది. విధానసభసభ్యులు పార్లమెంటుసభ్యులు పరిషత్తుల అధ్యక్షులుగా ఎన్నిక కారాదని శాసించినందువల్ల, పరిస్థితులు మెరుగుకావు.

స్థానిక సంస్థలను రాజకీయాలకు అతీతంగా వుంచదలచుకుంటే, వివిధ రాజకీయ పక్షాలు ఒక ఒప్పందానికి రావచ్చును. ఎన్నికల్లోనే గాక ఎన్నికల అనంతరం కూడా అన్ని రాజకీయ పక్షాలు స్థానిక సంస్థల్లో జోక్యం కల్గించుకోరాదని నిర్ణయించుకోవలసి వుంటుంది. కాంగ్రెసు ఈ ఒడంబడికను సాధించేందుకు ప్రయత్నించవలసి వుంటుంది.

అమెరికాలో అక్రమణ భూముల సమస్య

ఫోనిక్సు, జూన్ 22

అమెరికా మెక్సికో సరిహద్దు పొడవుగా, కొలోరాడో నదితీరం పొడవున, 350 మైళ్ళ మేర ప్రాంతంలో ధనికులు 29 వేల యకరాల భూమిని అక్రమణ చేశారు.

వారందరిని తొలగించటం అనేది కష్ట సమస్యగా పరిణమించింది. వీరిని అక్రమణ భూముల నుంచి తొలగించేకన్నా, ఆ విషయమై తుది నిర్ణయం గైకొనేలోగా అక్రమణదారుల వద్దనుంచి కవులు వసూలు చేయాలని కన్నడి ప్రభుత్వం అలోచిస్తున్నది.

అక్రమణ దారులలో ఒక రైతుకు స్వంత విమానంగూడా వున్నది, కారు వుండనేవుంది. ఈయన అక్రమణలో 160 యకరాల భూమి వున్నది ముగ్గురు పాలేర్ల సహాయంతో, ఆయన యీ అక్రమణ భూమి ని సాగు చేయిస్తున్నారు. కొందరు అక్రమణదారులు తమ 'అక్రమణ స్వత్వమును కొత్త అక్రమణ దారులకు విక్రయించుకుంటున్నారు ఈ విధంగా రీటివలనే ఒక కొత్త అక్రమణదారు రు. 6 లక్షల రూపాయలకు భూమి ని కొరిదు చేశాడు. ఈ విధంగా భూమిని అక్రమణ దారులవద్ద కొనడం ప్రమాదకరమే అయినా, మామూలు భూమి ధరలో బదోవంతుకే యీ అక్రమణ భూమి స్వత్వం లభిస్తున్నది.

ప్రాథమిక విద్యావారం

రాజమండ్రి, జూన్ 21

రాజమండ్రిలోని పురపాలకసంఘ నిర్వహణలోని ప్రాథమికపాఠశాలల వ్యక్తుల అధీనంలోని పాఠశాలల బాలబాలికలు- ఉపాధ్యాయులూ గత మూడురోజులుగా, విద్యాప్రచారదీయాలు గానంచేస్తూ, విధివీధులు తిరిగి అక్షరాస్యతక అవశ్యత మద్బోధిస్తూ ప్రచారంచేస్తున్నారు.

ప్రతి గ్రామానికీ ప్రాథమిక పాఠశాల

—:(0):—

నెల్లూరు జిల్లాలో విద్యావ్యాప్తి

నెల్లూరు విద్యా మండలంలో మూడు వందలకు తక్కువ కాని జనాభా గల గ్రామాలు 5 మినహా ప్రతి గ్రామానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటయింది. ఇందుకు కొత్తగా 228 పాఠశాలలను నెలకొల్ప వలసి వచ్చింది. ఈ సంవత్సరం నిర్బంధోచిత ప్రాథమిక విద్య ప్రవేశ పెట్టడంతో మిగిలిన అన్ని గ్రామాలలో నూ పాఠశాలలు నెలకొంటాయి దీనికి నూరు గదులను నిర్మించి, 110 మంది ఉపాధ్యాయులను నియమించ వలసి వస్తుంది

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పెన్న నది దక్షిణంగా ఉన్న ఏడు తాలూకాలతో ఏర్పాటయిన నెల్లూరు విద్యామండలానికి బాలా ప్రయోజనాలు చేకూరాయి పైన చెప్పిన 228 పాఠశాలలో 174 విద్యావంతులలో నిరుద్యోగాన్ని నివారించే నిమిత్తం తెరిచారు కొత్తగా 12 మాధ్యమిక పాఠశాలలు ప్రారంభించి పాత వాటిలో కొత్తగా 5 సెక్షనులు తెరిచారు. ఉన్నత పాఠశాలలు మూడు కొత్త నెలకొల్పి, పాతవాటికి 721 కొత్త సెక్షనులు మంజూరు చేశాయి. ఉపాధ్యాయులకు నూతన వేతనాలు ఇస్తున్నాయి. బోధనా సామగ్రి, ఇతర వరికరాలు సరఫరా చేసారు. అరు ఉన్నత పాఠశాలలను హైయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చారు. ఉపాధ్యాయినులకు రూ 37 వేలు ఖర్చు పెట్టి 14 గ్రిహాలు కటిస్తున్నారు. 21 ప్రాథమిక పాఠశాలలకు రూ52,500ల ఖర్చుతో శాశ్వత భవనాలను నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలోని తొమ్మిది అభివృద్ధి మండలాలలోనూ మధ్యాహ్న భోజన వసతిని ప్రవేశపెట్టారు.

ఈ ప్రాంతానికి తయారుచేసిన తృతీయ పంచవర్ష ప్రణాళికకు దాదాపు రూ 25 62 లక్షలు ఖర్చు కాగలదని అంచనా తృతీయ ప్రణాళికాంతానికి వివిధ వయోవరాలకు చెందిన విద్యార్థులు 59 వేల మందికి పాఠశాలలో ప్రవేశం లభిస్తుంది. వీరిలో 611 సంవత్సరాల మధ్యవయస్కులు 50 వేల మంది దాకా ఉంటారు

నిర్బంధ ప్రాథమిక విద్యావారం

నెల్లూరు బహిరంగసభలో ప్రముఖుల ప్రసంగాలు

నెల్లూరు, జూన్ 20

నెల్లూరు పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు, శ్రీ పి. లక్ష్మణగుప్త, నెల్లూరు నగరానికి సంబంధించి నంతవరకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యా పథకం అమలుకు పెద్ద ఇబ్బందులేవీ వుండవని 17వ తేదీ సాయంత్రం ఒక బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. 20 సంవత్సరాలుగా బాలురకు సంబంధించినంత వరకు నగరంలో యీ పథకం అమలవుతూనే ఉన్నదని, ఇప్పటికే చాలామంది తమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తూ ఉన్నారని, మధ్యాహ్న భోజనవసతి కల్పిస్తే మిగిలినవారు కూడా తమ పిల్లలను పాఠశాలలకు తప్పక పంపగలరని వారన్నారు. యీ పథకంలోని వివిధ అంశాల విజయానికి వ్యక్తులపరంగా జరిగే కృషి సరిపోకపోతే పురపాలక సంఘం కావలసిన సహాయాన్నంతా చేస్తూందనికూడా వారి సందర్భంలో హామీయిచ్చారు.

ప్రాథమిక విద్యావారం సందర్భంగా నెల్లూరు పురపాలక సంఘ వార్డాలయంలో యీ బహిరంగ సభ జరిగింది. నేటి ఉదయం,నగరలోబడి పిల్లలతో ఊరేగింపుజరిగింది

బహిరంగసభలో వి. ఆర్. కళాశాలలో ఆంగ్ల భాషాధ్యాపకులు, శ్రీ ధర్మా రామమూర్తి, నెల్లూరు జిల్లా పరిషత్ కార్యదర్శి, శ్రీ పి. మల్లికార్జునం, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. మోసెస్ కూడా ఉపన్యసించారు

వీరు తమ ఉపన్యాసాలలో యీ పథకం ప్రాధాన్యతను వివరించి దాని విషయంలో ఉపాధ్యాయుల బాధ్యతలను పేర్కొన్నారు.

ఆంధ్రరత్న జయంతి

విజయవాడ, జూన్ 20

దివ్యజ్ఞానసమాజభవనంలో శ్రీ వెరుకుపాడ నరసింహం పంతులుఅధ్యక్షతను ఆంధ్రరత్న శ్రీదుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి సభ జరిగింది

"ఆంధ్ర జ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ చిట్టా దామోదరశాస్త్రి, శ్రీ మలిల శ్రీరామమూర్తి శ్రీకోన వెంకట రాయశర్మ శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య "ఆంధ్ర రత్న" శ్రీ గోపాలకృష్ణయ్య జీవిత విశేషాలను మేధా సంపత్తిని కొనియాడుతూ ఉపన్యసించారు.

"ఆంధ్ర రత్న" శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జన్మించిన గృహమును ప్రభుత్వం స్వాధీనంచేసుకొని జాతీయ స్మారక చిహ్నంగా మార్చాలని కోరుతూ తీర్మానించారు. శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

(మ. వి.)

విజయవాడ

కృష్ణా జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ శ్రీ ఈమని కోటేశ్వరరావుఅధ్యక్షతను సమావేశమై నదీజలాల పంపిణీ విషయములో 1951 ఒడంబడికకు విరుద్ధముగా కేంద్ర ప్రభుత్వం గుల్జారీలాల్ నందాను నియమించినందుకు నిరసనగా యీ నెల 25వ తేదీన అన్ని రాజకీయ పార్టీలుకలసి ఏర్పాటుచేయు బహిరంగ సభలకు పి. యస్. పి. కార్యకర్తలందరూ విరివిగా పాల్గొన వలసినదిగా కోరారు. ఇటీవల ఒరిస్సాలో జరిగిన మధ్యాంతరపు ఎన్నికలలో ప్రజా సోషలిస్టు పార్టీ తనకు పూర్వమున్నన్ని సానములను తిరిగి సంపాదించుకో గలిగినందులకు సంతోషం తెలియజేశారు ప్రముఖ పత్రికా రచయిత భారత స్వతంత్ర యోధుడు అయిన శ్రీ భాసా ప్రముఖ భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్త డా॥ కె. యస్. కృష్ణన్ల అకాలమరణమునకు గాఢ సంతాపాన్ని తెలియ జేశారు. కృష్ణా జిల్లా కార్యవర్గమునకు శ్రీ నామాల యల్లారావు, శ్రీ కృష్ణా ద్రాడ రామారావు నారాయణరావు గార్లను కోఆప్టుచేసుకొన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 21

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలోని విద్యార్థి వేతనాల విభాగంలో పనిచేస్తున్న ఠాకూర్ సింగ్ అనే ఒక అప్పర్ డివిజన్ గుమాస్తాకు లంచం పుచ్చుకున్నందుకుగాను ఆరు నెలల కఠిన శిక్ష విధించారు.

తాడేపల్లి గూడెం సంతమార్కెట్టు

తమ అధీనంలో ఉండాలని పురపాలకసంఘ తీర్మానం

తాడెపల్లిగూడెం, జూన్ 21

ప్రస్తుతం జిల్లా పరిషత్తు అధీనంలో ఉన్న తాడేపల్లిగూడెం సంత మార్కెట్టు, ఉన్నత పాఠశాల తదితర వసతులను పురపాలక సంఘం స్వాధీనం చేయాలని ఇటీవల జరిగిన పురపాలక సంఘ అత్యవసర సమావేశంలో తీర్మానించారు. డా కోడి వెంకటరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘ కమిషనరు శ్రీ కె. వి. బ్రహ్మేశ్వర రావు, సంఘ సభ్యులు శ్రీ వి. అప్పారావుతో సహా ఈ విషయంలో తమ అభిప్రాయాలిచ్చారు.

పురపాలకసంఘం చట్టంప్రకారం తమ ప్రాంతంలో ఉన్నది తమ అధీనంలోనే ఉండాలనీ, జిల్లా పరిషత్తు నుంచి వీనిని పురపాలక సంఘం స్వాధీనం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధ్యాయులకు బేసిక్ శిక్షణ

హైదరబాద్, జూన్. 21

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనరు నిర్వహించిన 8 వ తరగతి పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు నుండి బొలారం, హైదరాబాదులలోని బేసిక్ శిక్షణ పాఠశాలలలో రెండు సంవత్సరాలు (1961-63) ఎలిమెంటరీ గ్రేడు (బేసిక్) అధ్యాపకుల శిక్షణ పొందడానికి దరఖాస్తులుకోరబడుతున్నాయి బోధనభాష తెలుగు

అభ్యర్థుల వయస్సు 1961 జులై 1 నాటికి 15 సంవత్సరాలునిండి 25 ఏండుదాటకుండా ఉండాలి. నెలకు రు. 30 స్టయిపండు ఇస్తారు. హాస్టలులోనే ఉండాలి.

దరఖాస్తులు హైద్రాబాదు జిల్లా విద్యాశాఖాధికారి. ముఖ్యకార్యాలయ సానం-సికింద్రాబాదుకు 1961 జూన్ 26 వ తేదీకల్లా అందాలి. దరఖాస్తులు కింది వివరాలను తెలియజేస్తూ అభ్యర్థి స్వదస్తూరిలో వ్రాయాలి.

1, అభ్యర్థి పేరు, తండ్రి పేరు. 2. అర్హత 3. కులం 4. పుట్టిన తేదీ 5 జన్మస్థలం 6. నికర ఆదాయం, చిరునామా.

దరఖాస్తుదారులు మార్కులు, ముల్కీ, ఇతర సర్టిఫికెట్లతో జూన్ 27 వ తేదీ ఉదయం 11 గంటలకు సికింద్రాబాదులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరుకావలసి ఉంటుంది.

విద్యార్థి వేతనాల విభాగంలో పరిష్కారం కాకుండా ఉన్న ఒక విద్యార్థి వేతనపు దరఖాస్తు పై అనుకూలంగా ఉత్తరువులు వేయిస్తానని చెప్పి నిందితుడు చట్ట విరుద్ధంగా 50 రూపాయలు లంచం పుచ్చుకుంటూండగా పట్టుబడ్డాడు.

వచ్చేసంవత్సరంలో ఆదోనికి కళాశాల

సన్నాహ సంఘ ఆశాభావం

మూడులక్షలపైగా వసూళ్ళు

ఆదోని, జూన్, 21

ఆదోనికళాశాల నిర్మాణ సంఘ సమావేశం కార్యవర్గాన్ని ఎన్నుకుని సన్నాహాలు ప్రారంభించింది, అధ్యక్షులు శ్రీ టి. బి. కృష్ణమూర్తి మాట్లాడుతూ అభిప్రాయ భేదాలు లేకుండా కలిసివనిచేస్తే వచ్చే సంవత్సరంలోనే కళాశాల నెలకొనగలదని ఆశిస్తున్నామన్నారు. కార్యదర్శి శ్రీ హెచ్ సీతారామరెడ్డి. తదితర సభ్యులు విరాళాల కోసం విజ్ఞప్తి చేశారు.

శ్రీ కస్తూరిచంద్, దొంగర్‌మల్ కంపెనివారు రు. 15 వేలు. శ్రీ గారి లక్ష్మీనారాయణ అండు సన్సువారు రు. 10 వేలు, నరోత్తమ నేన్సి రు.10వేలు,విరాళాలిచ్చారు.ఇప్పటికి మూడు లక్షలపైగా వసూలయింది.

కార్యవర్గ సభ్యులుగా ఈ దిగువ వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ టి. బి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు- హెచ్ ధర్మారెడ్డి, యం కె, సుబానీ, కార్యదర్శి. హెచ్ సీతారామరెడ్డి, కోశాధికారి ఆర్. యస్ భూమిరెడ్డి, వేరు కాకుండా 16 గురు సభ్యులున్నారు.

రొడీషియా రాజ్యాంగ సంస్కరణలు

బ్రిటన్ వెనుకంజవేయబోరని వివరణ

లండన్, జూన్ 22

రొడీషియా రాజ్యాంగ సంస్కరణల విషయంలో బ్రిటన్ వెనుకంజ వేయబోవటం లేదనీ, ఉత్తర రొడీషియా రాజ్యాంగ సంస్కరణలను బ్రిటన్‌అమలుపరుస్తుందనీ బ్రిటిష్ వలసశాఖా మంత్రి మాక్లీ తనతో స్పష్టంగా తెల్పినట్లు ఉత్తర రొడీషియా జాతీయనాయకుడు కెన్నెత్ కాండా ఒక ప్రకటనలో స్పష్టపరిచారు.

రొడీషియా న్యాసాలాండ్ సమాఖ్య ప్రధాని రాయ్‌వెలిన్‌స్కీ ఒత్తిళ్ళకు బ్రిటన్ లొంగిపోదనీ. గత ఫిబ్రవరిలో జారీచేసిన శ్వేత పత్రంలోని అంశాలకు బ్రిటన్ కట్టుబడి వుంటుందనీ శ్రీమాక్లీ స్పష్టపరిచారట

భారత రాష్ట్రపతిగా డాక్టర్ రాధాకృష్ణ

కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి ఆశాభావం

సామరకోట, జూన్ 22

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ 1962 ఎన్నికల అనంతరం రాష్ట్రపతిగా ఎన్నికకావటానికి అవకాశాలు ఉన్నాయి. అందువల ఆంధ్రులందరూ ఐక్యతతో రానున్న ఎన్నికలలో కాంగ్రెసుకు విజయాన్ని చేకూర్చుటానికి కృషి చేయాలని కేంద్ర ప్రణాళికల ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఇక్కడ బసివిరెడ్డి సత్రంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో అన్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ సామరకోట స్థానాన్ని మాత్రం కమ్యూనిస్టులకు దక్కకుండా కాంగ్రెసు వశం చేసుకోవాలని శ్రీ మూర్తి హెచ్చరించారు. ప్రముఖ కాంగ్రెసు వాది మహ్మదు ఇస్మాయిల్ శ్రీ బి ఎస్ మూర్తికి స్వాగతమిచ్చారు. నియోజకవర్గం నలుమూలల నుంచి కాంగ్రెసు వాదులు వందల కొలది ఈ సమావేశానికి హాజరయ్యారు.

గత ఎన్నికలలో పశ్చిమ గోదావరి జిల్లా మొత్తం 16 శాసనసభ స్థానాల్లోనూ కాంగ్రెసు విజయం సాధించింది. ఈ పర్యాయం కూడా అలానే సాధిస్తుందని ఆ జిల్లా పరిషత్తు అధ్యక్షుడూ, శాసన సభ్యుడూ శ్రీ అలూరి బాపినీడు అన్నారు

కమ్యూనిస్టు సిద్ధాంతాలను నిశితంగా విమర్శిస్తూ రానున్న ఎన్నికలలో అన్ని స్థానాలలోనూ వారిని ఓడించి బుద్ధి చెప్పమని శ్రీ మూర్తి, ప్రజల్ని కోరారు.

నరసారావుపేట

నరసారావుపేట మునిసిపల్ టాక్సుపేయర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశము 11వ తేదీన విక్టోరియాడ్రామెటిక్ హాలులో కె. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది నూతన కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికయ్యారు.

శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి, అధ్యక్షుడు. కూనిశెట్టి వట్టాబిరామారావు ఉపాధ్యక్షుడు, కె. కె. యస్. వి. అయ్యంగార్, కార్యదర్శి, ఉప్పల పంచు శంకరనారాయణ, కోశాధికారి, ముకి నూతలపాటి, హనుమంతరావు, గింజుపల్లి. పున్నయ్య, ఉటుకూరి, వెంకట నారాయణ సయ్యద్. పాబ్బాసాహెబు గిరిరాజు. రంగారావు శిఖాకొల్లి వంకట అప్పారావు పొట్టిమూర్తి అంజనేయులు.

నరసారావుపేట లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఉద్యోగుల సంఘానికి ఈ18నమవిలీ పటణ లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఉద్యోగుల ఫెడరేషను ఉపాధ్యక్షులగు శ్రీ టి. శారి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భములో అల్పాహార విందు తరువాత జరిగిన సమావేశమునకు శ్రీ సాధు శివప్రసాదం అధ్యక్షత వహించారు. స్థానిక ఫీల్డు ఆఫీసర్లు, ఏజంట్లు, డాక్టర్లు పాల్గొన్న ఈ సమావేశములో శ్రీ టి. శారి భారత ఇన్సూరెన్సు ఉద్యోగుల ఫెడరేషను యొక్క కార్యక్రమాలు ఉద్యోగాలు, అదిసాధించిన విజయాలు, వివరించారు.

సానిక ఫీల్డు ఆఫీసరు శ్రీ యం. మస్తానురావు శ్రీ యి. రామకోటేశ్వరరావు ఉపన్యసించారు. ఈ క్రింది వారిని అసోసియేషను కార్యవర్గముగా ఎన్నుకొన్నారు.

శ్రీ యస్. శివప్రసాదం, ప్రెసిడెంటు, ఆర్. అయ్యపరాయడు, సెక్రటరీ యం సత్యనారాయణరావు, కోశాధికారి కె. ఆర్. నరసింహారావు ఎ. నాగేశ్వరరావు కార్యనిర్వాహక వర్గము ఇ. రామకోటేశ్వరరావు, ఆడిటరు

మంగళగిరి

మంగళగిరి బాపూజీ జాతీయ కాంగ్రెస్ సేవా సమితివారు యీ రోజు శ్రీ డి యస్ రామయ్య అధ్యక్షతన సమావేశమై మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి గత 35 సం॥ నుంచి కాంగ్రెసు జాతీయోద్యమములో పాల్గొని అనేక ధఫాలు జైలుకు వెళ్ళినారు. హరిజన సేవా పతకము పొందిన మాజీ పంచాయతీ అధ్యక్షులు జర్నలిస్టు అయిన శ్రీ కాళంగి వెంకట రత్నంగారిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించాలని రాష్ట్ర కేంద్ర కాంగ్రెసు, పార్లమెంటరీ బోర్డును కోరుతూ తీర్మానించారు.

మంగళగిరి వర్కింగు జర్నలిస్టుల సంఘం శ్రీ యం. విశర్మ అధ్యక్షతను సమావేశమై సువ్రశిద్ధ పత్రికా రచయిత, దేశభక్తుడూ అయిన శ్రీ బాసా సుబ్బారావు మరణమునకు తమ సంతాపం వెలిబుచ్చుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు. (మా.వి.)

ఫ్రాన్స్, ఆల్జీరియా చర్చలు

వెంటనే తిరిగి ప్రారంభమయే అవకాశం లేదట

పారిస్, జూన్ 21

ఆల్జీరియా జాతీయ విమోచన సంఘమ సంస్థకు వారితో చర్చలు పునఃప్రారంభమవటం ప్రతిపాదనేదీ ఇప్పుడులేదని ఫ్రెంచి సమాచార మంత్రి ఎం. ఇయస్ టర్‌నోర్ నేడు విలేకరులతో అన్నారు. డిగాల్ అధ్యక్షతన నేడు ఇక్కడ జరిగిన మంత్రివర సమావేశంనుంచి బయటికి రాగానే విలేకరులతో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు.

COMMERCE BANKING EXAM. RESULTS

The following are the results of candidates who have been declared provisionally successful in the Government Examinations for Diploma in Commerce/Banking conducted by the State Board of Technical Education and Training, Hyderabad (Andhra Pradesh) in May, 1961:

Diploma In Commerce

First Division: Roll No:—13 only.

Second Division: Roll Nos:—4 and 7.

Third Division: Roll Nos:—2 5 9 11 16 20 21 29 34 35 and 37.

Diploma In Banking

Third Division: Roll Nos:—51 and 63.

The folowing candidates have failed in ONE or TWO subjects only and are allowed to re-appear in the subject (s) in which they have failed at the subsequent examination (s):—

Diploma In Commerce

Failed in ONE Subject only: English Shorthand: Roll Nos: 14 and 48.

Failed in TWO subjects only: English Shorthand and Correspondence and Preciswriting. Roll No. 26 only.

Diploma In Banking

Failed in ONE subject only: (a) English Typewriting: Roll Nos: 50 and 68.

(b) Correspondence and Precis-writing: Roll No. 62 only.

(c) English Shorthand: Roll No. 69 only.

హిందుస్తాన్ మెషిన్ టూల్సు ఫ్యాక్టరీస్ కార్మిక సంఘం

బెంగుళూరు, జూన్ 22

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక సంఘాన్ని హిందుస్తాన్ మెషిన్ టూల్సు ఫ్యాక్టరీ కార్మికుల ప్రతినిధిగా యజమానులు గుర్తించినటు ఫ్యాక్టరీ అధికారులు మొన్న ప్రకటించారు

ఈ ఫ్యాక్టరీలో రెండు పోటీ సంఘాలున్నాయి. మైసూరుకార్మికమంత్రి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక సంఘాన్ని గుర్తించటంతో ఫ్యాక్టరీ అధికారులు గూడా గుర్తించారు.

రోడు నిర్మాణానికి రు 29 కోట్లు ఋణం

న్యూఢిల్లీ, జూన్, 22

భారత దేశంలో రోడ నిర్మాణానికి అంతరాతీయ అభివృద్ధి సంఘం రు. 29 కోటు ఋణం మంజూరు చేసింది ఈ ఋణాన్ని బీహార్, బెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్రలలో 660 మైళ్ళ పొడవు రోడు నిర్మాణానికి, 19 పెద వంతెనల నిర్మాణానికి వినియోగిస్తారు. ఈ బాకి మొత్తమును 1971 ఆగస్టు 15 తేదీలగాయతు 50 సంవత్సర వాయిదాలలో చెలించవలసి వుంటుంది.

రాధాబాయ్ పల్‌సికర్ మెడికల్ స్కూల్ డిగ్రీలు

చెల్లనేరవని రాష్ట్రవైద్యమండలి రిజిష్ట్రార్ ప్రకటన

హైదరాబాదు, జూన్ 21

రాధాబాయ్ పల్‌సికర్ మెడికల్ స్కూల్ నిర్వహిస్తున్న డి.ఐ.ఎమ్, ఎల్.ఎమ్.ఎస్, ఎల్.ఎమ్.పి. డిగ్రీలు చెల్లనేరవని హైదరాబాదు రాష్ట్ర వైద్యమండలి రిజిష్ట్రార్ ప్రకటించారు. ఆ తరగతులలో వారి స్వంతబాధ్యతపైననే చేరవలసి వుంటుందని విద్యార్థులను హెచ్చరించారు.

రిజిష్ట్రార్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఇలా వుంది:

"రాధాబాయ్ పల్‌సికర్ మెడికల్ స్కూల్ నిర్వహిస్తున్న డిగ్రీ తరగతులలో చేరదలుచుకొన్న అభ్యర్థులు దరఖాస్తులు పెటుకోవచ్చునని డాక్టర్ వి.బి. పటాస్కర్ వైద్య విద్యా మండలి గౌరవకార్యదర్శి శ్రీ వి.బి. పటాస్కర్ పత్రికలలో ప్రచురించిన ప్రకటన నుచూచాము. ఆ డిగ్రీలను రాష్ట్రవైద్యమండలులు కాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానిగుర్తించలేదు. ఆ డిగ్రీలు చెల్లనేరవని ప్రకటించే అధికారాన్ని రిజిస్ట్రార్‌కు రాష్ట్రవైద్య మండలి ఇచ్చింది"

పెంకట్రావు, పోతుకూచి సాంబశివరావు, డాకరు అర్కాంధ్రశర్మ, డాక్టర్ రామనిరంజనపాండే, డాకరు శ్రీ రామశర్మ రామకృష్ణమూర్తి మాధేకర్ బాలచంద్రకహాళేకర్ ఆర్. యం జోషీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు. అంజనేయశర్మ ధన్యవాదములతో సమావేశం ముగిసింది.

తెలుగు హిందీ సాహిత్య పరిషత్తు

శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షుడుగా ఎన్నిక

హైదరాబాద్, జూన్ 21

తెలుగు హిందీ సాహిత్య పరిషత్తు సర్వసభ్య సమావేశం వివిధవరనీ కళాశాలలో డాకరు అర్కాంధ్ర శర్మ అధ్యక్షతను జరిగింది. సమావేశకర్తగా పనిజేసిన శ్రీ వేమూరి అంజనేయశర్మ నివేదికను సమర్పించారు పరిషత్తు కార్యనిర్వాహక వరానికి శ్రీ గోపాలరావు ఏక్బోటే అధ్యక్షులుగానూ శ్రీ యల్. యస్. గుప్త ఉపాధ్యక్షులుగానూ శ్రీ ఎర్రం సత్యనారాయణ కోశాధ్యక్షులుగా,శ్రీ వేమూరి అంజనేయశర్మ ప్రధాన కార్యదర్శిగా శ్రీ కృష్ణ వల్లభదవే సహాయ కార్యదర్శిగా, శ్రీ శశరధి నారాయణరెడ్డి, పెమ్మరాజు

నాగార్జునసాగర్ ప్రాజెక్ (డాం)

టెండరు నోటీసు నెం: 2. టి ఎస్/సి సి-2 తేదీ: 3-6-61

దిగువ తెలిపిన పనులకు సీలువేసిన టెండరు విజయవాడ సౌత్ (మిర్యాలగూడా తాలూకా, నలగొండ జిలా)లో నున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు బిల్డింగ్స్, రోడ్స్ డివి

తృతీయ ప్రణాళిక ఆఖరికి 90 వేల మంది డాక్టర్లు

:(0):

కొత్తగా 15 వైద్య కళాశాలలు
5 ఆయుర్వేద కళాశాలలు ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 22

తృతీయ ప్రణాళిక అంత్యానికి దేశంలో 90 వేల మంది ఆంగ్ల వైద్యులు ప్రజల సేవలో నిమగ్నులౌతారు.

ఆంగ, ఆయుర్వేద వైద్యుల శిక్షణ తృతీయ ప్రణాళికలో ప్రముఖ స్థానం వహించింది. ప్రస్తుతం దేశంలో వున్న 60 ఆంగ్ల వైద్య కళాశాలలకు తోడు యీ ప్రణాళికాకాలంలో కొత్తగా మరో 15 వైద్య కళాశాలలు, అట్లే ఇపుడు వున్న 30 ఆయుర్వేద వైద్య కళాశాలలను అభివృద్ధి పరచటమేగాక అదనంగా ఐదు ఆయుర్వేద కళాశాలలు నెలకొల్పనున్నారు. వైద్య కళాశాలల విస్తరణతో, తృతీయ ప్రణాళికాంత్యానికి వైద్య కళాశాలలో ఏటా 8 వేలమందిని జేర్చుకుంటుంటారు.

పై వైద్య కళాశాలలో శిక్షణ పొందిన డాక్టరు గాక దేశంలో సుమారు 2.3 లక్షల నుంచి ఆయుర్వేద, హోమియో వైద్యులు గ్రామాలలో వున్నట్లు అంచనా వేయబడింది. దేశంలో అదనంగా మరో 2000 వైద్యాలయాలు ప్రారంభించటము అనుపత్తులో పరకలనంఖ్యను మరో 50,000 పెంచటకు తృతీయ ప్రణాళిక లక్ష్యిస్తున్నది.

తృతీయ ప్రణాళికలో వైద్యశాఖ పథకాలకు రు. 321 లు కోట్లు కేటాయించారు. కాని ప్రణాళిక స్వరూపమును మాత్రం రు 341 కోట్లకు పెంచి పరిచారు.

కాఫీతోటల పెంపకు దశేర్ష పథకం

శ్రీ ఐ. జి. నాయుడు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22

ఆంధ్రలో కాఫీతోటల పెంపకానికి రాష్ట్రప్రభుత్వం ఒక దశేర్ష ప్రణాళికను చేపట్టింది. దీనికి రు, 10కోట్లు వ్యయమౌతుంది.

[illegible] మొత్తమును కేంద్రప్రభుత్వం [illegible] ఇస్తే, [illegible] రాలలోగా రాష్ట్రప్రభుత్వం రుణం తీర్చివేయగలదని ఆ పిమ్మట యీ కాఫీతోటలమీద యేటా రు. 2 కోట్లు వరుమానం వస్తుంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జి. నాయుడు గతరాత్రి రోటరీక్లబ్బులో ప్రసంగిస్తూ అన్నారు.

ఇటీవల కాఫీతోటలకు సంబంధించిన నివుణులు శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటించి, ఆ ప్రాంతంలో 30 వేల యకరాలలో కాఫీతోటలు పెంచాలని శిఫారసు చేశారు

ఈ రోటరీ క్లబ్బు సమావేశానికి శ్రీ పి. యల్. భండారీ అధ్యక్షత వహించారు. "ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళికలో వ్యవసాయం" అనే విషయమై శ్రీ నాయుడు ప్రసంగించారు.

హైదరాబాద్ పరిసరాలలో ద్రాక్షతోటల అభివృద్ధికి రు. 5 లక్షలు కేటాయించనున్నట్లు వారు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా మరో 13 కోట్లు ప్రణాళికావ్యయం మంజూరు చేసినట్లయితే, ఆంధ్రలో అదనంగా 14 లక్షలటన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తిచేయగలమని ఆంధ్రప్రభుత్వం కేంద్రానికి మాట యిచ్చింది. ఈ అదనపు మంజూరు మొత్తంలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు 4 కోటు. భూసార పరిరక్షణ పథకాలకు రు. 3 కోట్లు అవసరమన్నారు.

కృష్ణా గోదావరి నదీ జలాల దినోత్సవం

రాష్ట్రసోషలిస్టు అధ్యక్షుని ప్రకటన

గుంటూరు, జూన్ 21

ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య యిలా ప్రకటిస్తున్నారు. మనరాష్ట్రంలో చాలా తాలూకాలు మెట్ట ప్రాంతమవటవలన ప్రతి సంవత్సరము మన ప్రజలు ఏదో ఒకమూల కరవుకు గురి అవుతున్నారు. అందుచే కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్య మనకు ప్రాణతుల్యమైనది. ఈ సమస్యను పరిష్కరించుటకు అఖిల పక్ష కార్యాచరణ సమితి నిర్ణయించి నటు యీ నెల 25 వ తేదీన రాష్ట్రమంతటా సభలు జరిపి ప్రజాభిప్రాయాన్ని సేకరించి కేంద్ర ప్రభుత్వానికి అందచేయవలసినదని సోషలిస్టు పార్టీ యీ నిట్టను కోరుతున్నాను.

టుగ్లక్ పాలన

సచివాలయం మార్పుపై ప్రజాపార్టీ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, జూన్, 22

ప్రస్తుతం ఉన్న ప్రాంతంనుంచి సచివాలయాన్ని మార్చి 3 కోట్ల వ్యయంతో జేగంపేటలో నూతన సచివాలయాన్ని నిర్మించటం అనాలోచిత చర్యఅని, నగర మధ్యంలో బాలి ప్రదేశాలుండగా దానిని మారుమూల ప్రాంతానికి మార్చటం తుగ్లక్ పరిపాలనను మరపిస్తోందనీ ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఇ. దేవానీప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

* * *

జేగంపేటలో సచివాలయం

కార్మిక నాయకుల విమర్శ

హైదరాబాదు, జూన్, 22

సచివాలయాన్ని జేగంపేటకూ, ప్రభుత్వకేంద్ర విద్యాశాలయాన్ని అమీరుపేటకు తరలించే ప్రతిపాదనను నగర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శులు తీవ్రంగా ఖండించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్, సత్యనారాయణరెడ్డి, కార్యదర్శులు శ్రీయుతులు కె. ఎల్. మహేంద్ర, అమలోకరాజ్‌లు ఈ విషయమై సంయుక్తంగా ఒకప్రకటనగావించారు.

ప్రభుత్వం రు 3 కోట్ల ఖర్చుతో జేగంపేటలో సచివాలయాన్ని నిర్మించటానికి నిశ్చయించింది దాని బదులు ప్రభుత్వ శాఖాధికారులకు వరకు మకాము భవనాలే [illegible] వ్యయంతో [illegible] తగులు తబ్బును [illegible] వినియోగించుకోవచ్చును. ప్రస్తుత సచివాలయం జంటనగరాలకు కేంద్రంలో ఉంది. దానిని ఒక మారు మూలకు మార్చగూడదు. ప్రభుత్వ విద్యాశాలయంలోని సిబ్బందిలో చాలామంది హైదరాబాదులో ప్రస్తుతమున్న విద్యాశాలయానికి దగ్గరగానే ఉన్నారు దానిని అమీరుపేటకు తరలిస్తే వారంతా చాలా శ్రమపడవలసి వస్తుంది. కావున ప్రభుత్వ విద్యాశాలయాన్ని తరలించే ఆలోచనను విరమించాలి"

మోటార్ రవాణా సర్వీసు

హైదరాబాద్, జూన్ 22

1947 పారిశ్రామిక వివాదాల చట్టం అమలు పరచడానికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మోటారు రవాణా సర్వీసును 1961 జూన్ 27 నుండి మరో అయ నెలల వరకు ప్రజా వినియోగ సర్వీసుగా ప్రభుత్వం ప్రకటించింది.

నగరంలో నేడు

హైదరాబాదు, జూన్ 22

శ్రీ పరిపెల్ల విశ్వనాథశాస్త్రి, యాదవ - రాఘవ - పాండవీయానికి వ్రాసిన "ఆనందజ్యోత్స్న" టీకను శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యకు కృతినమర్పణం చేసి సభ శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతను 23 జూన్ శుక్రవారం నాడు జరుగుతుంది. శ్రీ సన్నిధానం, శ్రీ ఈ యూబ్లీ, పి. యస్. ఆర్. అప్పారావు ప్రసంగిస్తారు.

విద్యానగర్ వనితామండలి

హైదరాబాదు, జూన్ 21

విద్యానగర్ గాంధినికేతన్‌లో శ్రీమతి కె. చంద్ర అధ్యక్షతను వనితా మండలి సమావేశము జరిగింది. గాంధినికేతన్ సిన్సిపాల్ శ్రీ ఆర్. ఎస్. పెమ్మరాజు, శ్రీ యస్. రామస్వామి, కుమారి బి. విజయలక్ష్మి వనితా మండలి నిర్వహణ గూర్చి ప్రసంగించారు.

నూతన కార్యవర్గం దినచర్యతో ఏర్పడింది. అధ్యక్షులు, శ్రీమతి కె చంద్ర, కార్యదర్శినికి రాధాకుమారి కోశాధికారి, పి. హెచ్. సావిత్రి, ఉపాధ్యక్షులు, కుమారి బి. విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి బి. మీనాక్షి, మరికొందరు సభ్యులు శ్రీమతి రాధాకుమారి వందన సమర్పణతో సభ ముగిసింది.

నవ్విన ముప్పులు రువ్విన వానలు

న్యూయార్కు, జూన్, 21

వాడుబాత్రంతో వానలు కురిపించటం భారతంలో వినిపించే సంఘటన. ఇది ఇతిహాసకాలపుమాట. సంగీతంతో వానకురిపించడం జాన్ సేన్ నాడు వినిపిస్తుంది, సహస్రఘటాభిషేకంతో వానలు కురిపించడానికి ప్రయత్నాలిప్పటికీ జరుగుతున్నాయి.

ఇవన్నీ ఇలా ఉండగా గజ్జెకట్టి, కప్పబోసి, గడనెక్కి ఆడే పాటలు కూడా వానలు కురిపించగలవని ఫ్లారిడా దగర అరండోలో జరిగిన సంఘటన ఋజువు పరుస్తున్నట్లు నాషెన్ వార్త.

ఈ ప్రాంతంలో అనావృష్టి పీడిస్తున్నది. ఈ బాధ తప్పించడానికి హవాయి నృత్య బృందం పాహవ యత్నం చేసింది.

వారు నృత్యం ప్రారంభిస్తుండగా కొన్ని వేల మంది చోద్యం చూడానికి వచ్చినట్లు చేరారు. కొద్ది నిమిషాల నృత్యం సాగేసరికి ఇన్ని వేల మంది ఖుంభవృష్టితో తడిశారు.

ఇంత జరిగినా సానిక వాతావరణ శాఖ మాత్రం అనావృష్టిలో మార్పును ప్రకటించలేదు.

మణిపూర్‌కు ప్రత్యేకాధికారాలు

సలహా మండలి సూచన

న్యూఢిల్లీ, జూన్ 22

పరిస్థితులు విషమిస్తే ఎదుర్కొనడానికి సావకాశం కలిగిస్తూ, పశ్చిమ బెంగాల్ రక్షణ చట్టాన్ని మణిపుర ప్రాంతానికి సైతం వర్తింపజేయాలని మణిపుర సలహా సంఘం సూచించింది. ఈ చట్టరీత్యా అక్కడ ప్రాంతాలలో అయినా అనుమతి లేనిదే ఇతరులు ప్రవేశించకుండా ఆంక్షలువచ్చు. ఈ చర్య వల్ల ప్రజా రక్షణతో భద్రత కూడా ఏర్పడగలదని వారన్నారు.

మధ్యప్రదేశ్‌లోని భూముల అభివృద్ధి చట్టం కూడా దీనికి వర్తింపజేయాలని వారు సూచించారు. దీని వల్ల ప్రభుత్వం అక్కడ సానిక సంస్థ ద్వారా అభివృద్ధికార్యక్రమాలు నడపగలదు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు

:(0):

ప్రభుత్వ విధానంపై శ్రీ మాచర్ల రామారావు విమర్శ

హైదరాబాద్, జూన్ 22

ఆంధ్ర ప్రదేశ్‌లో లోహాలకు కరువు లేకపోయినా, ఇంతవరకూ పెద్దరకపు ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం పూనుకోక పోవటం విచారకరమని ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడు శ్రీ మాచర్ల రామారావు నేడు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

లోహాలు లేని మైసూరు భద్రావతిలో ఇనుము, ఉక్కు పరిశ్రమలను నెలకొల్ప గలిగినా, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యీ విషయంలో ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు.

పెద్ద పెద్ద మొత్తాలుగా ఇనవరాయి జపానువంటి దేశాలకు ఎగుమతి అవుతుంటే, 20 వేల మంది జనానికి ఉద్యోగ వసతి కల్పించే యీ పరిశ్రమను నెలకొల్ప టానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పూనుకోనందుకు శ్చర్యాన్ని వ్యక్తపరిచారు.

ఇటీవల రాజధానిని సందర్శించిన జర్మన్ నిపుణుల బృందం 10 లక్షల టన్నుల శక్తికన్నా తక్కువ శక్తిగల ఉక్కు కేంద్రాన్ని నెలకొల్పడం అరికంగా వాంఛనీయం కాదని సూచించిందన్నారు. ప్రాథమిక దశలో 5 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే యంత్రాన్ని నెలకొల్పటానికి ప్రభుత్వం పూనుకోవాలనీ, యీ ప్రణాళికలో దానిని చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడితేవాలనీ అన్నారు.

ఔషధాల కర్మాగారంతప్ప ఇంతవరకూ ఆంధ్ర ప్రదేశ్‌లో చెప్పుకోదగిన ఏ పెద్ద యంత్రాగారం ఏర్పాటయే సూచన కనిపించటం లేదన్నారు.

ఉక్కు యంత్రాగారం లేకపోతే భారీ పరిశ్రమ లభివృద్ధి అయే సూచనలు లేవన్నారు.

చక్కెర పరిశ్రమను పెంపొందించడంలో తగు జాగ్రతల వహించాలన్నారు విద్యుత్ శక్తి ఎప్పటికప్పుడే దెబ్బ తింటుండగా కొత్త పరిశ్రమలకు చవకగా విద్యుత్ సరఫరా చేస్తామనడంలో సబబు కనిపించటం లేదన్నారు.

నూలు యంత్రాలు

నూలు యంత్రాలు నెలకొల్పేందుకు అరడజను మందికి పైగా పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినా ఇంతవరకూ ఒకరిదరఖాస్తునూ మంజూరు చేయలేదని వెల్లడించారు

25వేల కదుళ్ళుతయారుచేయగల అరేడు నూలు యంత్రాలను నెలకొల్పే అవకాశ ముందని, ప్రభుత్వం వెంటనే యీ పనికి పూనుకోవాలని అన్నారు.

రాష్ట్రంలో 4 వేల బియ్యపు మరలున్నాయనీ, వీటినుంచి వచ్చే తవుడును పద్వి నియోగం చేసేందుకు యంత్రాలు నెలకొల్పాలనీ అన్నారు. ఈ సందర్భంలో భీమవరం వర్తకుడు ఇలాంటి యంత్రాన్నొక దానిని నెలకొల్ప నున్నట్లు వెల్లడించారు.

ఆటవీ శాఖకు, పారిశ్రామిక శాఖకు సంబంధ ముంటే కాని పారిశ్రామికాభివృద్ధి జరగదన్నారు.

సాంకేతిక నిపుణుల అభిప్రాయాలకు ఆదరణ ఇచ్చి, రాజకీయ జోక్యం తగ్గిస్తేనే కాని పారిశ్రామికాభివృద్ధి జరగదన్నారు.

బోధన్‌లో పేపరు మిల్లు యంత్రాన్ని నెలకొల్ప నున్నట్లు ముఖ్యమంత్రి చేసిన ప్రకటన పట్ల హర్షాన్ని వెలిబుచ్చారు.

విద్యుత్ శక్తి కొరత తీరాలంటే పోచంపాడు, శ్రీశైలం పథకాలు వెంటనే పూర్తి కావాలన్నారు. కానన సభలలో వర్తకుల ప్రతి నిధ్యంవిషయం కూడా ఆయన ప్రస్తావించారు.

ఎవియన్ చర్చల వైఫల్యం

ఆల్జీరియా జాతీయ వర్గాల వివరణ

న్యూయార్కు, జూన్ 22

జిబ్రాల్టర్ స్థాయిలో, సైనిక సావరాలు ఆల్జీరియాలో తనకు ఉండాలని ఫ్రాన్సు ప్రతిపాదించటమే ఎవియన్ శాంతి చర్చల వైఫల్యానికి కారణమని ఆల్జీరియా జాతీయప్రతినిధివర్గాలద్వారా తెలుస్తోన్నది.

పశ్చిమ గోదావరిలో సాంద్ర వ్యవసాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22

పశ్చిమగోదావరి జిల్లాలో ప్యాకేజీ పథకం అమలువల్ల ఆశాజనకమైన ఫలితాలేర్పడ్డాయని వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జి. నాయుడు నిన్న రాత్రి రోటరీక్లబ్‌సమావేశంలో మాటాడుతూఅన్నారుఈ పథకంక్రింద రు3 కోటు వ్యయంతో వ్యవసాయ పంటల ఉత్పత్తిని 480 వేల టన్నుల మంచి 789 వేల టన్నులకు పెంచటం సాధ్య మౌతుందన్నారు.

పారిస్ శిఖరాగ్ర సమావేశ వైఫల్యం

ఐసెన్‌హోవర్ వివరణ

న్యూయార్కు, జూన్ 22

పారిస్‌లో ఏర్పాటయిన శిఖరాగ్ర చర్చలు ప్రారంభం కాకుండానే శ్రీ కృశ్చేవ్ తిరిగి వెళ్లిపోయిన వార్త పాఠకులకు విదితమే.

ఈ వెళ్ళిపోవడానికి కారణం చెపుతూ అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ భారతదేశం వచ్చినప్పుడు సాగించినంత మనంగా కృశ్చేవ్ వచ్చినప్పుడు జరపక పోవడమేనని, ఐక్ కార్యవర్గ సలహాదారు శ్రీయాడమ్స్ తమ గ్రంథంలో ఉటంకించారు, ఈ హేతువు నిజమైనదేనని శ్రీ విక్ ఒప్పుకున్నారట.

ఈ విషయమై ఇక వ్యాఖ్యానిస్తూ, భారతదేశంలో తనకు జరిగిన సమ్మానం కృశ్చేవ్‌కు భాధ కలిగించిన మాట వాస్తవమే అనీ, ఆయన అనుచరులు దీనికి ప్రతీకారం జరపాలనీ పట్టుపటడంవల్లనే ఆయన యు-2 విమానోదంతాన్ని అడ్డుపెట్టి అసలు దానిని కప్పిపుచ్చారన్నారు.

శిశు సంక్షేమానికి రు. 5 కోట్లు వ్యయం

:(0):

తృతీయ ప్రణాళికలో కేటాయించినట్లు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రకటన

మద్రాస్, జూన్ 22

"దేశంలో శిశు సంక్షేమానికై తృతీయ ప్రణాళికలో భారత ప్రభుత్వం రు. 3 కోట్లు, కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి రు. 2 కోట్లు కేటాయించినట్లు" కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నేడు ప్రకటించారు.

"కేంద్ర మండలి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలపై రు 9 కోటు వెచ్చించాలని నిశ్చయించింది తృతీయ ప్రణాళిక కేటాయింపుకు అదనంగా మేము కొంత వెచ్చింపదలచాయి" కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘంచే నగరంలో ఏర్పాటు చేయబడి, 3 రోజులపాటు సమావేశమయ్యే ప్రాంతీయ మండలి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రకటించారు.

శ్రీమతి దేశముఖ్ యింకా ఇలా అన్నారు: "ఈ కేటాయింపువల్ల, యిక మీదట సంక్షేమ కార్యాక్రమాలకై యింకా ధనం లభ్యంకాదని భావింపరాదు తృతీయ ప్రణాళికాకాలంలో ప్రత్యేక సంఘ శిథిలాలపై శిశు సంరక్షణ పథకాలపై 120 లక్షలు అదనంగా వెచ్చించవచ్చు. దాదాపు 5 వేల శిశువుల సంరక్షణకై ఈ ద్రవ్యం ప్రయోగాత్మకంగా, ప్రదర్శన పథకాలకై వినియోగ మవుతుంది. అన్ని రాష్ట్రాలల్లోను ఈ పథకాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతాయి."

"కేంద్ర సాంఘిక సంక్షేమమండలి ధన సహాయం రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జరుగుతుంది". అని గూడా వీరు వివరించారు.

విజయవాడలో పోస్టల్ సౌకర్యం విస్తరణ

చిలకలపూడి, జూన్ 22

గాంధిగ్రాంలోని సబ్‌పోస్టాఫీసును ఉత్తరాలు బట్వాడాచేసే సబ్‌పోస్టాఫీసు స్థాయికి పెంచారు. జులై 1 నుంచి ఇది అమలు అవుతుంది.

విజయవాడ, గాంధీగ్రాంలో ఆంధ్రరత్నరోడ్, 17/50 వద్ద యీ బట్వాడా జరుగుతుంది.

గాంధీగ్రాం, సత్యనారాయణపురం, హనుమాన్లుపేట దుర్గాపురం, పూర్ణానందంపేట, బాప్టిస్టు పాలెం, పొజ్జనిపేట, మొదలైన పేట్లకు సంబంధించిన ఉత్తరాలు ఇక్కడ బట్వాడా చేస్తారు.

సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దులో సంఘర్షణ

డెమాస్కస్ (సిరియా) జూన్ 22

సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దులో గతరాత్రి సిరియను, ఇజ్రాయిలు ఒకరిపై ఒకరు తుపాకులు పేల్చుకొన్నారని సిరియన్ సైనిక వివరణకర్త నేడిచ్చట అన్నారు.

దరరాగామంలోని సరిహద్దు కేంద్రాలవద్ద ఇజ్రాయిలు దురాక్రమణ జరపటానికి ప్రయత్నించారనీ, సిరియన్లు అడ్డగించగా ఒకరిపై ఒకరు తుపాకులు కాల్చుకోడం జరిగిందని సిరియన్ వివరణకర్త ఒక ప్రకటనచేశారు.

సిరియన్లు ఎవరూమరణించలేదు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ పాల్గొంటున్నవైనం

హైదరాబాదు, జూన్ 22

వచ్చే నవంబర్, డిసెంబర్ నెలల్లో న్యూఢిల్లీలో జరగబోయే భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాల్గొంటుందని తెలియ వచ్చింది.

రాష్ట్రంలోని లక్షు, భారీ పరిశ్రమల, చేత పనుల పురోగతిని ఈ ప్రదర్శనలో వివరణ పూర్వకంగా ప్రదర్శించటం జరగ వచ్చునని తెలుస్తోంది. అడవులు, వ్యవసాయ రంగం. ఖనిజ సంపదల వివరాలు గూడా ప్రదర్శించటం జరుగుతుంది. (స్వ. వి.)

న్యూఢిల్లీ, జూన్ 22

అఫ్రికా, ఆసియా దేశాల గ్రామపునర్నిర్మాణ కార్యకర్తల సమావేశం వచ్చే మార్చిలో కయిరోలో జరుగుతుందని భారత కర్షక సమాజ కార్యాలయం నిన్న ప్రకటించింది.

కెన్నెడీకి అస్వస్థత

వాషింగ్టన్, జూన్ 22

అధ్యక్షుడు కెన్నెడీ,అస్వస్థత కారణంగా నేడు అన్ని కార్యక్రమాలను రద్దుచేసుకొన్నారు. జపాను ప్రధాని శ్రీ హయటో ఇకేదాను కలవ వలసిన కెన్నెడీ ఆ కార్యక్రమాన్ని కూడా రద్దు చేసుకొన్నట్లు ప్రభుత్వ కార్యాలయంచే ప్రకటించారు.

రంగూన్‌లోని భారతీయులు

న్యూఢిల్లీపై ఆగ్రహం

రంగూన్, జూన్ 22

భారతదేశానికి మనియార్డర్లు పంపడాన్ని నిషేధించిన పలితంగా చేలాది చిన్న వ్యాపారస్తులు, కార్మికులు ఎక్కువగా నష్టపడ్డారు. వారిలోఅధికసంఖ్యాకులు దక్షిణ భారతదేశంనుంచి వచ్చినవారే వారికుటుంబాలు భారతదేశంలోనే ఉన్నాయి

చైనా, హాంకాంగ్, పాకిస్తాన్‌లకు మనియార్డరు పంపడంపై నిషేధం కాదు అందువల్ల ఇవాళ ఉదయం పత్రికను చదివినవారంతా భారత ప్రభుత్వాన్ని నిందించారు.

రంగూన్‌లో భారత రాయబారి యీ విషయంపై భారతప్రభుత్వంతోను, న్యూఢిల్లీతోను సంప్రదిస్తున్నారు బర్మా ప్రభుత్వ ఉత్తరువు భారతరాయబార కార్యాలయాన్ని శ్చర్య చకితుల్ని చేసింది.

బర్మానుంచి ఇండియాకు మనియార్డర్లూ బంద్

రంగూన్, జూన్ 22

బర్మానుంచి ఇండియాకు మనియార్డర్లు పంపకానే కార్యమును బర్మా ప్రభుత్వం రద్దు చేసింది. ఇండియానుంచి బర్మాకు మనియార్డరు పంపకానే సౌకర్యాన్ని భారత ప్రభుత్వం ఇంతకు ముందే రద్దు చేసింది.

వెనుకబడిన వారి సంక్షేమ సాధన

:(0):

రాష్ట్ర తృతీయ ప్రణాళికలో రు. 537 లక్షల కేటాయింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22

షెడ్యూల్డు తరగతుల, విముక్త జాతుల వెనుకబడిన తరగతుల వారి సంక్షేమసాధన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ తృతీయ పంచవర్ష ప్రణాళికలో రు. 537 లక్షలను కేటాయించారని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

ఇటీవల జరిపిన జనాభా లెక్కల వలన రాష్ట్రంలో 44 లక్షల షెడ్యూల్డు తరగతులవారు 11.5 రు. లక్షల షెడ్యూల్డు జాతులవారు, 2.5 లక్షల విముక్త జాతులవారు 76లక్షలవెనుకబడినతరగతులవారు వున్నారని తెలిందని ఆయన తెలియజేశారు. వీరి సంక్షేమ పాధన బాధ్యత రాష్ట్రం సంక్షేమ శాఖదే నన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధనకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రు. 681 లక్షలు కేటాయించారు ఆ కాలంలో రెండు స్త్రీవసతి గృహాలు జిల్లాలో 6 పురుషుల వసతి గృహాలు నెలకొల్పారన్నారు. తృతీయ ప్రణాళికాకాలంలో రు. 1 50 లక్షల వ్యయంతో స్త్రీలకు, పురుషులకు మరో నాలు వసతి గృహాలను నెలకొల్పుతారని అన్నారు,

తృతీయ ప్రణాళికా కాలంలో రు. 2 50 లక్షల వ్యయంతో నాలుగు బిచ్చగాళ్ళ గృహాలను ఏర్పరుస్తారని వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఒక అనాథ శరణాలయం, రెండు బిచ్చగాళ్ళ గృహాలు నిర్వహింపబడుతున్నాయి.

స్త్రీల సంక్షేమానికి రు. 41.71 లక్షలను రాష్ట్ర తృతీయ ప్రణాళికలో కేటాయించారు. ఈ మొత్తంలో రు. 7 25 లక్షలను షెడ్యూల్డు తరగతుల స్త్రీల సంక్షేమార్థం వినియోగిస్తారు.

శిశు సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యంఇచ్చారు. ప్రస్తుతం ఉన్న సంస్థలను గత సంవత్సరాలలో సేకరించిన అనుభవంతో అభివృద్ధి పరుస్తారు. జిల్లా అధికారులు శిశు సంక్షేమ సంస్థలలో పనిచేసే సిబ్బంది మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడానికి ఒక అధికారిని నియమిస్తారు.

మామిడిపండ్లంటే రష్యన్లబెదురు

బొంబాయి, జూన్ 22

రష్యాలో మామిడిపళ్ళ బనానాలు మాత్రమే లేవనీ బనా వాటికోసం రష్యా యుద్ధానికి దిగదనీ శ్రీకృశ్చేవ్ బిర్లాతో అన్నారు.

శ్రీ బిరా మామిడిపళ్ళ బుట్టను బహూకరించబోగా కృశ్చేవ్ విరాళించారట.

మామిడిపళ్ళ సంగతి రష్యన్లకు తెలియదనీ, వాటివల్ల ప్రమాదం సంభవిస్తుంది అనే భయం రష్యనులకు ఉన్నదని కృశ్చేవ్ అన్నారట చేతుమూరుతో ఇంటర్వ్యూ సమయానికి మామిడిపళ్ళ బుట కృశ్చేవ్ దగరకుచేరుకొనేలోగానే ఆ బుట్టలోని పండ్లన్నీ కుళ్ళిపోయాయి.

నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

జులై 5 నుంచి

హైదరాబాద్, జూన్ 22

జులై 5 నుంచి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తారు.

బాన్సువాడ, బోధన్‌లలో బహిరంగ సభలలోను, మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాల్లోను వ్యవసరిస్తారు.

Osmania University

M. Sc, M. TECH., M.A. EXAM. RESULTS

Results of M.Sc. (Previous) in Chemistry, M.Tech. (Ceramic & Oil Technology) and M.A. (Previous & Final) in Geography Examinations, held in March 1961.

Following is the Provisional List of the successful candidates:—

M.Sc. (Previous) Chemistry

Roll Nos.—23 26 28 30 31 34 35 38 41 42 45 46.

M. Tech (Ceramic)

DISTINCTION IN ORDER OF MERIT

R. No. 5—A, Peethambara Raju.

R No. 2—T. R. Betarava

First Division In Order Of Roll Nos.

Roll Nos. 3 4.

M. Tech. (Oil Technology)

SECOND DIVISION

Roll No 1.

M.A. (Previous) Geography

Roll Nos.—546 47 49 50 51 52

M.A. (Final) Geography

SECOND DIVISION IN ORDER OF ROLL NOS.

Roll Nos.—163 65 66 67 69

THIRD DIVISION IN ORDER OF ROLL NOS.

Roll Nos.—164 68 70 71 72 73

H.S. & M.S.L.C. Exam

The following is the provisional list of the result of the candidates who appeared for the Higher Secondary and Multipurpose School Leaving Certificate Examination held in October 1960, and whose result was withheld:

Andhra University area R. Nos. 207 212 and 213 failed.

Sri Venkateswara University area R. No. 367—Eligible for higher courses of studies in the academic year 1961-62 and in succeeding years.

పీచు అట్టలూ, కొయ్య పలకల తయారీ

కొత్త సంస్థలకు లైసెన్సులు

న్యూఢిల్లీ, జూన్ 21

పీచు అట్టల యంత్రాగారం సాలుసరి వగటు ఉత్పత్తి శక్తి 6 వేల టన్నులూ. కొయ్య పలకల యంత్రాగారం సాలుసరి వగటు ఉత్పత్తి శక్తి 7,500 టన్నులూ ఉంటుంది, సువ్యస్థితి అంతర్జాతీయ సంస్థల వద్దనుంచి సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడానికి తగు ఏర్పాటు చేసుకుంటే భారత ఇంజనీరింగు వ్యాపార సంస్థలే అట్టి యంత్రాలను ఉత్పత్తి చేయగలవనీ ప్రభుత్వ అభిప్రాయం.

వీటిని ఉత్పత్తి చేయదలచుకున్న ఇంజనీరింగు వ్యాపార సంస్థలు విదేశాలనుంచి లభ్యమయ్యే సాంకేతిక సహాయాన్ని గురించి తగు పరిశీలన జరిపి, లైసెన్సులు కోరుతూ కేంద్ర వాణిజ్య,పారిశ్రామిక మంత్రిత్వశాఖకు 1961 అక్టోబరు 31 వ తేదీలోగా దరఖాస్తులు పెట్టుకోగలవు.

సికింద్రాబాద్

(సాయంత్రం 4 నుంచి 9-30 వరకు)

1. సికింద్రాబాదుబోటుక్లబ్‌నుంచి మహాత్మాగాంధీ విగ్రహంవైపు.

2. హైదరాబాదు (టాంకుబండ్ మీదుగా) నుంచి కర్బలమైదానం వైపువెళ్ళే వాహనాలన్నీ, సికింద్రాబాదు బోటుక్లబ్ 'టి' జంక్షన్ నుంచి బస్సీలాల్‌పేటమీదుగా రాష్ట్రపతి రోడ్డువైపు మరలివెళ్ళాలి.

3. రాష్ట్రపతిరోడ్డునుంచి కర్బలమైదానంవైపు టాంక్‌బండ్‌కు వెళ్ళే వాహనాలన్నీ ట్రాఫిక్ ఐలాండ్ (బైబిల్ గృహం దగ్గర ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎదురుగా) నుంచి బస్సీలాల్‌పేట మీదుగా రామిగోపాల్ 'టి' జంక్షన్ దగ్గర టాంక్‌బండ్ రోడ్డును కలుస్తుంది.

సిరియన్ చర్చల వైఫల్యం

ఆల్జీరియా జాతీయ వర్గాల వివరణ

న్యూయార్కు, జూన్ 22

జిబ్రాల్టర్ స్థాయిలో, సైనిక సావరాలు ఆల్జీరియాలో తనకు ఉండాలని ఫ్రాన్సు ప్రతిపాదించటమే ఎవియన్ శాంతి చర్చల వైఫల్యానికి కారణమని ఆల్జీరియా జాతీయప

దేశావసరాల దృష్ట్యా హిందీ ఆవశ్యకత

—:(o):—

కాశీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని సూచన

ఇంగ్లీషును క్రమంగా తగ్గించాలని వ్యాఖ్యానం

అహ్మదాబాద్, జూన్ 21

దేశావసరాల దృష్ట్యా, విద్యార్థుల అభివృద్ధి దృష్ట్యా జాతీయ భాషగా హిందీని గ్రహించి, విశ్వవిద్యాలయాలలో దాని నిజ బోధనా భాషగా వినుకోవాలి. తొందరపడి అలజడులు రేగకుండా ఇంగ్లీషును తొలగించడం అవసరం అని కాశీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్ యన్ భగవతి ఇక్కడ సభలో అన్నారు.

భారతదేశానికి జాతీయభాషగా ఉండదగ్గది హిందీయేనని, అయితే ఇంగ్లీషు స్థానంలో హిందీ ప్రవేశపెట్టడానికి అర్ధశతాబ్దం పట్టినా పట్టు వస్తుందనే అన్నారు.

ముందు బోధనభాష మారిన తరువాతనే పాఠ్యగ్రంథాలు తయారవుతాయనే వారితో కాను ఏకీభవించలేనన్నారు. శ్రీ భగవతి.

గుజరాత్‌లోని విశ్వవిద్యాలయాలలో అనేక బోధనభాషలు ఉపయోగించడాన్ని విమర్శిస్తూ, ఈ విధానం విద్యావ్యవస్థకి భంగకరం, అన్నారు.

ఆత్మీయులను రక్షించబోయి అసువులు బాసిన నౌకోద్యోగి

—:(o):—

పన్నెండుగంటలు సముద్రంలో ఉండి భార్యాబిడ్డలు బ్రతికిన వైనం

బొంబాయి, జూన్ 21

నార్వే నావికదళ నివాసులు అంకర్ పి జెన్సన్ ఇక్కడ మధ్యద్వీపం దగ్గర సముద్రంలో పడిపోయిన భార్యనూ ఇద్దరు బిడలను రక్షించబోయి ప్రాణాలను కోల్పోయిన విషాద సంఘటన మొన్న తెలియవచ్చింది.

శ్రీ జెన్సన్ తన పెళ్ళాం బిడ్డలతో నవంబరులో బయలుదేరి విలాస యాత్రచేస్తూ బొంబాయి సమీపాన్నుండగా ఇంజను పాడయింది. జెన్సన్ దాన్ని చూసుండగా నావ పెదరాతికి ఢీకొట్టి జెన్సన్ భార్య, ఒక కొడుకూ, కూతురూ సముద్రంలో పడ్డారు. వారిని రక్షించడానికి జెన్సన్ దూకుకుండగానే పెదకెరటం వానినిముంచేసింది. జెన్సన్ శవం అవరిసరాలలో ఒడుకు చేరగా పల్లెవారు తెచ్చారు. అంత్యక్రియలు యథావిధిగా జరిగాయి. జెన్సన్ భార్యా బిడలు పన్నెండుగంటలు సముద్రంలో రక్షణపటకాల సాయంతో నిలబడి ఒడ్డుకు చేర్చబడ్డారు. వారు ప్రస్తుతం రాయల్ సీమన్స్‌క్లబ్బులో ఉన్నారు.

న్యూయార్క్‌లో నూతన గగనమహల్ నిర్మాణానికి బ్రిటిష్ బ్యాంకులచేరు. 9 కోట్లు బుణం

న్యూయార్క్, జూన్ 22

న్యూయార్క్‌లో అకాశాన్నంటే ఒక గగన మహల్ నిర్మాణానికి బ్రిటిష్ బ్యాంకులు రు 9 కోట్ల 10 లక్షలు మంజూరుచేశాయి. ఈ భవనానికి లండన్ ధనికుడు జాక్ కాటన్ అమెరికా ధనికుడు ఎర్విన్‌యస్‌వెల్ప్ సన్‌లు కలసి కట్టిస్తున్నారు.

శాసన సభ్యుల యోగాభ్యాసం

త్రివేంద్రం, జూన్ 22

శాసన సభ్యులకు శ్రీ. వరుస పవక్షణలేకుండా, అందరికీయోగాభ్యాసంలో శిక్షణ యిచ్చేందుకు వీలుగా శాసన సభ్యుల వసతి గృహంలో నిన్న యిక్కడ యోగాభ్యాస తరగతులను ప్రారంభించారు.

సమితి కార్యదర్శికి మరోముగ్గురు రాజకీయ సలహాదారులు

—:(o):—

హామర్షెల్డుకు ముగ్గురు మాజీ అధ్యక్షుల శిపారసు

ఐక్యరాజ్య సమితి, జూన్ 22

ముగ్గురు ప్రధాన కార్యదర్శుల నియామకం కంటే ప్రస్తుత ప్రధాన కార్యదర్శికి తోడ్పాటుగా ముగ్గురు రాజకీయ సలహాదారులను నియమించడం మంచిదని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షెల్డుకు సర్వ ప్రతినిధి సభ మాజీ అధ్యక్షులు ముగ్గురు సలహా ఇచ్చారు.

రష్యా విమర్శల దృష్ట్యా సమితి కార్యాలయ పునర్వ్యవస్థీకరణ గురించి పరిశీలించమని సర్వ ప్రతినిధి సభ మాజీ అధ్యక్షులు ముగ్గురిని శ్రీ హామర్షెల్డ్ కోరారు. ఆ ముగ్గురి పేరు: శ్రీ వెస్టర్ వియర్సన్ (కెనడా) ఫిన్స్‌వాన్ వైతాయకోన్ (అయిలాండ్) డాక్టర్ వి ఎ. బిలాలుండె (పెరు) వారు సమర్పించిన నివేదికను నేడు ప్రకటించారు.

మరో ముగ్గురు ఉప కార్యదర్శులను నియమించుకోమని శ్రీ హామర్షెల్డ్‌కు వారు సలహా ఇచ్చారు.

'దాత్యోద్యోగాను భవం చిత్తశుద్ధి' నిజాయితీ కలిగిన అటువంటి ఉద్యోగులను నియమించడం వలన అవసరమైనచోట అవసరమైనప్పుడు సమితి లక్ష్యం సమర్థవంతంగా పుంజేందుకు వీలవుతుంది.

మూడు కూటాల (పాశ్చాత్య-పశ్చిమ-తటస్థ) ప్రతినిధులు ప్రధాన కార్యదర్శులుగా వుండాలని రష్యా ప్రతిపాదించింది.

రష్యా ప్రతిపాదనను తిరస్కరిస్తూ, ముగ్గురు మాజీఅధ్యక్షులు సిపారసు చేశారు అయితే, ముగ్గురు ఉపకార్యదర్శులు ఏదేశం ఏకూటమికి ప్రాతినిధ్యం వహించాలి అన్న అంశమువారు తేల్చలేదు. ప్రస్తుతం ఉన్న రాజకీయ విభాగం ఉపకార్యదర్శులు ఇదరిస్థానే ముగ్గురు ఉపప్రధాన కార్యదర్శులను నియమించాలన్న సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఘనా, భారతదేశాల సూచనను కూడా తిరస్కరించారు.

సమితి కార్యాలయకార్యకలాపాలు సమర్థవంతంగా జరిగేందుకు వీలు కల్పించే తర్కాలపై సిపారసులు చేసే నిమిత్తం నియమించిన 8 మంది ప్రతినిధుల సంఘం చేసిన సూచనలలో కూడా మాజీ అధ్యక్షులు సమర్పించిన నివేదిక సిపారసు చేసింది. ఒక సభ్యదేశంజనాభా, అది ఇచ్చే విరాళం ప్రాతిపదికగా పెన అదేశంనుంచి ఉద్యోగులను సమితి సిబ్బందిలో నియమించుకోవాలని రష్యా ప్రతినిధి శ్రీ రోమన్ చిసిన ప్రతిపాదనను ఈ సంఘం దృష్టించింది భౌగోళిక ప్రాతినిధ్యం ప్రాతిపదికపైన సమితి సిబ్బందిని నియమించుకోవాలని ఈ సంఘం సూచించింది.

సంఘంలోని ఎంతమంది సభ్యులు ఈ పత్రాన్ని ఆమోదించిందీ నివేదిక వెల్లడించలేదు

నివేదికలోని అంశాలతో అనేక మంది ప్రతినిధులు ఏకీభవించలేదని శ్రీ ఫ్రాన్సిస్కో ఉరూషియా తెలియజేశారు.

ఈ నివేదిక పైన సమితి ప్రధాన కార్యదర్శి తమ వ్యాఖ్యానాలను చేసిన అనంతరం సెప్టెంబర్ 19 న సమావేశమయ్యే సర్వ ప్రతినిధి సభలో చర్చలు జరుగుతాయి.

తృతీయ ప్రణాళికలో పాల సరఫరా పథకాలు

రు. 36 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్, 22

తృతీయ ప్రణాళికలో పాడి పరిశ్రమ పథకాలకు రు. 36 కోటు కేటాయించినట్లు తెలుస్తోన్నది ప్రణాళిక అంత్యానికి వగటున మనిషికి అరు ఔన్సుల పాలు లభిస్తుంది.

లక్ష జనాభాకు మించిన 66 పట్టణాలకు పాలసరఫరా పథకాలు ప్రారంభిస్తాయి. పాడి పరిశ్రమకు సంబంధించిన పది కర్మాగారాలు దేశంలో వెలకాబ్బుతాయి.

రోజుకు 50 నయా పైసలు గానీ రు. 1/- గానీ తీసి రు 2/- చొప్పున రెండు సంవత్సరాలలో తీర్చే పద్ధతిని రు 300/-, 600/-, లేక 1200/- అడ్వాన్సుగా పొందండి సుజాత ప్రైవేట్ లిమిటెడ్ కుతుబ్‌రోడ్ న్యూఢిల్లీ

LONG LIFE Record ELECTRICAL APPLIANCES
ఆటోమాటిక్ వాటర్ హీటర్
ఒక సంవత్సరం గ్యారంటీ ఇవ్వబడును
ఎమ్.సన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
142, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్
ఫోన్: 6232

20వ దిగ్విజయ సంయుక్త వారం!
ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి
సమురాయ్
రాజేంద్రకుమార్, బి సరోజాదేవి, మహమూద్ లలితాపవార్, దూమల్, అన్వర్‌హుస్సేన్, శుభాభోటె.
నిర్మాత ప్రసాద్ రాయల్ హైదరాబాద్ | దర్శకత్వం టి.ప్రకాశరావు | సంగీతం శంకర్ జైకిషన్ ప్యారడైజ్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 3-00. 6-15, 9-30
9వ వారం: రమేశ్-నిజామాబాద్ 8వ వారం: రీగల్-లాతూర్
5వ వారం: చంద్రకాంత్-రాయచూర్ 5వ వారం: లక్ష్మీ-నాందేడ్
2వ వారం: సైదియా-బెరంగాబాద్ - ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్ -

నేడే 2-30 గంటలకు మ్యాటినీతో
బ్రహ్మాండమైన విడుదల!
తప్పక చూడండి!
పరమ పవిత్రుడైన ఒకభక్తుడూ పాదజలాన్ని భగవంతుడే శిరముపైదాల్చి ధన్యతజెందిన దివ్యగాథ....
శ్రీ కృష్ణ కుచేల
నిర్మాత-దర్శకుడు-చిత్రపు నారాయణమూర్తి
నటీనటులు: రమారామయ్య, పి.ఎస్.ఆర్. ముక్కామల, కన్నాంబ, పద్మనాభం, రాజశ్రీ, మోహన.
సాగర్ హైదరాబాద్ | అలంకార్ సికిందరాబాద్ | రామా వరంగల్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
— జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —

విజయవంతమైన 4వ సంయుక్త వారం!
సిందూర్ ఫిల్మ్స్ వారి
ఎవరు దొంగ?
(తెలుగు)
బి.సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్
ప్రభాత్-హైదరాబాద్ రాజేశ్వర్-సికిందరాబాద్ శ్రీనివాస్-వరంగల్
ఆటల సమయాలు: 2.30, 6.00, 9.30.
— ఉదయశ్రీ విడుదల —

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]
ఫోన్: (4255)
100 కిలోగ్రాముల తూకంలో
గురువారం 22-6-1961

వడ్లబియ్యం కాః	62-00	75.00
వడ్లబియ్యం పాః	67.00	78.00
మొక్క బిః	54 00	56.00
అక్కుళ్ళు (కాః)	57 25	61.00
అక్కుళ్ళు (పాః)	—	—
10 నెంబరు బిః	55.00	58.50
[illegible] బి.		
[illegible] నెం. బిః	65.00	67.00
[illegible] బిః	62.00	65.00
[illegible] బిః	59.00	61.00
[illegible]	62.00	68.00
[illegible] 12 బిః	65.50	67.00
[illegible] శాన్వలు	38.00	41.00
[illegible] శాన్వలు	35.00	36.90
[illegible] కాః	35.00	35.50
[illegible]	120.00	121.00
[illegible]	43.00	45.00
[illegible] కందులు	88.00	89.25
[illegible]	55.00	60.00
[illegible]	56.00	58.00
[illegible]	45.00	46.50
[illegible]	36.00	756.25
[illegible]	28.00	36.00
[illegible]	98.00	120.00
[illegible]	70.00	90.00
[illegible]	15.50	19.25
[illegible]	55.00	62.00
[illegible] శెనగపప్పు	58.00	55.00
[illegible]	54.00	57.50
[illegible]	130.00	7155 00
[illegible]	83.86	91.50
[illegible]	116.00	120.00
[illegible]	69.00	72.00
[illegible]	83.75	87.50
[illegible]	22.25	—
[illegible]	59.00	69.00
[illegible]	50.00	54.00
[illegible]	15.00	16.00
[illegible]	73.00	77.00
[illegible]	80.00	86.00
[illegible]	71.00	85.00
[illegible]	18.00	40.00
[illegible]	84.00	90.00

[illegible] ధూమయ్య వారాయణ
[illegible] బంగారం పగలపరకులు
సిద్దంబర్ బజార్
(ఫోన్: 5260)

శేషాద్రి బంగారం	140-75
కిహెచ్ మార్కు బిళ్ళ	141.00
పెంతి పంద తులాలకు	284-50
[illegible] తు 1 కి	2-36
పవరసు	98.00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జూన్ 22

పెండి (రెడి)	203.80
బాయిదా	208.65
బంగారం (రెడి)	121-70
బాయిదా	120.50
పామరిన్	94.50
ప్రతి రెడి (క్వింటల్‌ధర)	
బెంగాల్ దేశీ రు.	229.00 263.00
ధోలేరా	218.00 219.00
జరిల్లా	229.00 256.90
బీజయాబ్రోచ్	259-00 293.00
విదేశీ	
కార్నాక్	1840.00 2000.00
మాదాస్	1896.00 1920.00
అమెరికా	1815.00-1280.00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1870
	1875
మానెగింజలు (బాయిదా)	
అముదాలు	180.00
అవిశె (పె)	40-81
ప్రతి గింజలు (పె)	95.50
నూనె గింజలు (రెడి)	
వేరుపెనగ పెదవి	54.75
,, (నిజాం)	56.00
కోరమాండల్	57.00
అవిశె (పెదవి)	40.81
(చిన్నవి)	38-12
అముదాలు (మద్రాసు)	85.75
(పెదవి)	84 00
వేరుశనగ నూనె,, (రెడి)	22 85
అవిపెనూనె (రెడి)	18.20
అముదం మొదటి పటు	16.75
రెండవ రకం	16.25
కొబ్బరి నూనె	25.75
కర్పూరం (రెడి)	124 00
లవంగాలు (,,)	410.00
మిరియాలు (,,)	288.00
పాదరసం (,,)	2700.00
రాగి (తుక్కు)	220.00
సీసం	170.00
తుత్తునాగం	178.08
తగరం	169-00
150 డి ఇటలీ	16-58
120 డి ,,	16-58
150 డి జపాను	17-68

అణుయుద్ధం ప్రారంభిస్తే "చావుదెబ్బ తప్పదు"

—:(o):—

రష్యా రక్షణమంత్రి హెచ్చరిక: జర్మనీ శాంతిఒప్పందంఅత్యావసరమనిస్పష్టీకరణ

మాస్కో, జూన్ 21

"జర్మనీతో శాంతి ఒప్పందంపై సంతకంచేసి తీరాలి. సంతకం చేసి తీరతాము. అణు యుద్ధాన్ని ప్రారంభించే ఏ పిచ్చివాణ్ణైనా చావుదెబ్బకొట్టి తిరోగమింప చేయగలము" అని రష్యా రక్షణ మంత్రి శ్రీ రోడియన్ మాలినూవాస్కీ వ్యాఖ్యానించారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సందర్భంలో జర్మనీ రష్యామీద దాడి మొదలెట్టి నేటికి 20 సంవత్సరాలు అయింది. 20వ వార్షిక వార్షికోత్సవ సందర్భంగా క్రెమ్లిన్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. ఈ సభకు శ్రీ క్రుష్చేవ్ తదితర ప్రముఖ రష్యన్ నాయకులు కూడా హాజరయ్యారు.

ప్రస్తుతం సంభవిస్తున్న సంఘటనలు. పున్న పరిస్థితులలు 20 ఏళ్ళక్రిందటి పరిస్థితులను పోలివున్నాయి అని అంటూ శ్రీ మాలినూవాస్కీ ఇంకా ఇలా అన్నారు:

"దురాక్రమణదారుల బారినుండి మన దేశాన్ని మనము రక్షించుకోగలము. అణుయుద్ధాన్ని ప్రారంభించే పిచ్చివాడెవడైనా వుంటే వానికి చావుదెబ్బకొట్టగలము.

"పశ్చిమ సామ్రాజ్యవాదులు ఎలావున్నా జర్మనీతో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొని తీరాలి. అటి ఒప్పందంపైన సంతకంచేసి తీరతాము."

రక్షణమంత్రి శ్రీ రోడిన్ మాలినూవాస్కీ ప్రసంగాన్ని అన్ని రేడియో కేంద్రాలు, టెలివిజన్ కేంద్రాలు ప్రసారం చేశాయి.

1945 లో బర్లిన్‌ను రష్యన్ సైనిక బలగాలు స్వాధీనం చేసుకున్నప్పుడు "రిచ్‌స్టాగ్"లో ప్రతిష్ఠించిన రష్యా పతాకాన్ని చేతబూని రష్యన్ సైనికవీరులు ఊరేగింపుగా వెళ్ళినప్పుడు సభికులు దిక్కులు పిక్కటిల్లేలా హర్షధ్వానాలు చేశారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ ప్రారంభానికి కారకులైన పెట్టుబడిదారీదేశాలలోని అభివృద్ధి నిరోధక వర్గాలవారు మానవాళికి హానికరమైన తర్కాలకు ఇంకా వ్యక్తి చెప్పలేదని శ్రీ మాలినూవాస్కీ అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా పేరు తవాతవా లాడిపోతున్న అమెరికా పంచవాదులు ప్రముఖ అభివృద్ధి నిరోధకులుగా వున్నారన్నారు.

పశ్చిమ జర్మనీ అనుసరిస్తున్న విధానాలు శాంతికి భంగకరంగా వున్నాయన్నారు.

బెర్లిన్‌లో అత్యవసర పరిస్థితి

తుషార్ కాంత్ ఘోష్ ప్రశ్నకు నోర్‌స్టాడ్ జవాబు

లండన్, జూన్ 21

బెర్లిన్ పై అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఏంచేస్తారు అనినాటో దేశాల సర్వసైన్యాధిపతి లారెన్స్ నోర్‌స్టాడ్‌ను అమృత బజార్ పత్రిక సంపాదకుడు శ్రీ తుషార్ కాంతి ఘోష్ ప్రశ్నించగా, బెర్లిన్‌లోని అక్రమిత సైన్యాలయిన బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా సైన్యాలపై దాడి చేస్తే అది మొత్తం నాటోమీదనే దాడి చేసినట్టు భావిస్తామని నోర్‌స్టాడ్ సమాధాన మిచ్చారు.

బెర్లిన్‌లో జరుగుతున్న అణ్వస్త్ర చర్చలలో రష్యా, పరిమిత అదుపు విధానానికికూడా అంగీకరించక పోవటంవల నిరాయుధీకరణ సమస్య ప్రస్తుతానికి అగమ్య గోచరమైపోయిందని మరో ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

సిల్చార్‌లో రాత్రిపూట కర్ఫ్యూ విధింపు

సిల్చార్, జూన్ 21

సిల్చార్ పట్టణంలోను, పట్టణం చుట్టూ ఒక మైలు పరిధిలోఉన్న ప్రాంతంలోను ప్రతిరోజు రాత్రి ఏడు గంటల నుంచి తెల్లవారు జామున ఐదుగంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉండగలదని నేడు ప్రకటించారు. ఈ నిషేధజ్ఞలు ఎన్ని రోజులు అమలులో ఉండేది తెలపలేదు. ఇంత వరకు ఇక్కడ ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగలేదు.

నాల్గవ ఉక్కుకర్మాగారానికి అమెరికా ఆర్థిక సహాయం

—:(o):—

ఇకనుంచి ఇండియాలోనే ఇంజనీర్లకు శిక్షణ

—:(o):—

రాయబారి గాల్‌బ్రెయిత్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 22

భారత ప్రభుత్వ ప్రతిపాదనలో వున్న నాల్గవ ఉక్కుకర్మాగారం నెలకొల్పేందుకు అమెరికా ఆర్థిక సహాయం లభించుట సంభవమనే ఆశాభావాన్ని ఇండియాలోని అమెరికా రాయబారి గాల్‌బ్రెయిత్ వెలిబుచ్చారు.

దాతృవ్యవహారాలపై ఇటీవలనే స్వదేశం వెళ్ళిన అమెరికా రాయబారి గాల్‌బ్రెయిత్ నేడు తిరిగి వచ్చారు.

అమెరికాలో ఉండగా ఎగుమతి దిగుమతుల బ్యాంకు ప్రతినిధులతోను, అభివృద్ధినిధి అధికారులతోనూ నాల్గవ భారత ఉక్కు కర్మాగారముకు చేకూర్చదగు ఆర్థిక సహాయం గురించి సుదీర్ఘంగా చర్చించినట్లు న్నూ వారు ఆర్థిక సహాయం చేయుటకు సుముఖంగా అన్నట్లు గాల్‌బ్రెయిత్ వెల్లడించారు.

నాల్గవ ఉక్కు కర్మాగారం నెలకొల్పుకొనేందుకు నిర్ణయించుకుని, ఆ నిర్ణయానికి తొలి పాదాన్నత ఇచ్చుకొనేట్లయితే, ఆ కర్మాగారం నెలకొల్పుకొనే విషయంలో అమెరికా సహాయంలో కాలహరణం జరుగకుండేందుకు శాసనాది వర్గాలకు కూడా అమెరికా సిద్ధంగా ఉన్నదని వారన్నారు.

నేడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ గాల్‌బ్రెయిత్ రెండు ప్రధానమైన ప్రకటనలు గావించారు. అవి: (1) ఇకనుంచి ఇంజనీరింగ్ శిక్షణ పొందేందుకు ఇక మీద భారత విద్యార్థులు అమెరికా వెళ్ళకుండానే, అమెరికా నుంచి ప్రత్యేక శ్రేణి అధ్యాపకులను ఇండియాకు రావించి, దుర్గాపూర్‌లో ఉక్కు ఇంజనీరింగ్ శిక్షణాకార్యక్రమం నిర్వహించబడును (2) మైనింగ్ రాకిపిలాస్‌కుద్ధి కర్మాగారాల నిర్మాణములను పరిశీలించి, రామ్‌ఘడ్ ప్రాంతపు బొగ్గుగనుల అభివృద్ధికి సంబంధించిన పథకాలు తయారు చేసేందుకు ఒక నిపుణులబృందం అమెరికానుంచి రానున్నది. దీనికి సంబంధించి 420 వేల డాలర్ల సహాయఒప్పందంపై ఈవేళ సంతకాలు జరుగనున్నాయి.

కలకత్తా ప్రాంతము. ఆ పరిసరాల అభివృద్ధి విషయమై అమెరికాలో తాను ప్రధానంగా చర్చలు జరిపినట్లు గాల్‌బ్రెయిత్ వెల్లడించారు. ఈ విషయంలో, సహాయం లభించగలదనే ఆశాభావమును గాల్‌బ్రెయిత్ వెల్లడించారు.

నెహ్రూ-కెన్నెడీ సమావేశం జరుగగలదనీ, అతే ఇంకా దానికి సంవత్సరాల నిర్ణయం జరుగలేదనీ అన్నారు.

దక్షిణ వియత్నాంలో ఎర్ర గెరిల్లాల దాడులు

సైగాన్, జూన్ 20

సుశిక్షితులైన కమ్యూనిస్టు గెరిల్లాదళాలు దక్షిణ వియత్నాంలోని డక్‌హెూవా ప్రాంతంలో దౌర్జన్య కార్యకలాపాలు సాగిస్తున్నందున అక్కడి స్థానిక ప్రభుత్వ కార్యకలాపాలు దాదాపు స్థంభించి పోయాయి.

వ్యభుత్వాధికారులను పాటించడానికి గ్రామీణులు భయపడుతున్నారు.

వ్యభుత్వ చక్కెర ఫ్యాక్టరీకి చెందిన అరువాహకలను కమ్యూనిస్టులు స్వాధీన పరచుకున్నారు. గెరిల్లాదళాల సభ్యులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించటానికి ఈ వాహకలను కమ్యూనిస్టులు వినియోగించు కొంటున్నారు.

కమ్యూనిస్టు గెరిల్లా దళాల పురోగమనాన్ని అరికట్టటానికి ప్రభుత్వ సైనికులు దాడులు జరిపారు. ఇంత వరకు ఏమీ ప్రయోజనం ఒనబూరలేదు.

ట్రైయల్‌మినీజిలాలో వియంటిన్ కాంబోడియన్ ప్రజలున్న ప్రాంతాలపై గెరిలాలు దాడులు జరిపారు. కమ్యూనిస్టుల పత్రికా ఉద్యోగిక వారు కాంబోడియాకు పారిపోయారు.

నేటి నుంచి
అజంతాలో
సికిందరాబాద్
★
2వ వారం:
కమల్ రాజరాజేశ్వరి
హైదరాబాద్ వరంగల్
ఆటల సమయాలు:
2-30 • 6-00 • 9-30
★
ఎమ్ జి రామచంద్రన్, పద్మిని
రాజనులోచన, నంబియార్
తంగవేలు, ఎమ్.నరోజ.
టి. ఎ. మధురం.

నేడే చూడండి!
మెడ్రాస్‌సినీ లేబొరేటరీలవారు
సమర్పించు
జూపిటర్ వారి
కత్తిపట్టినరైతు
డైరెక్షన్ A.S.A.స్వామి · మాటలుపాటలు క్షేత్ర · సంగీతం పామర్తి
నిర్మాత-దర్శకుడు చిత్రపు నారాయణమూర్తి సమర్పణ: జి.వి.కె. భాస్కర్ చిత్రపు · ప్రజాం. అక్కినేని చిత్రపు

Printed by K. R. Pattabhiram, B.A at the "Deccan Chronicle Press 46, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal, L.M.E.E. for the Proprietors, Editor: P. Nageshwara Rao.